www.asthram.com
RNI : TGTEL/25/A1872
సామాన్యుడి
అస్త్రం
తెలుగు దినపత్రిక
శుక్రవారం 15 ఆగస్టు 2025
హైదరాబాద్
సంపుటి : 1 సంచిక : 8 పేజీలు : 08 వెల:2/-

## ఇకపై 4 గంటల్లో చెక్కుల క్లియరెన్స్



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కస్టమర్లకు భారీ గుడ్ న్యూస్ తెలిపింది. చెక్కుల క్లియరెన్స్ సమయాన్ని రెండు రోజుల నుంచి కేవలం 4 గంటలకు తగ్గిస్తూ కొత్త విధానాన్ని ప్రవేశపెడుతోంది. చెక్ ట్రంకేషన్ సిస్టమ్‌ను బ్యాచ్ ప్రాసెసింగ్ నుంచి ఆల్వేస్ క్లియరింగ్, 'ఆన్-రియలైజేషన్-సెటిల్‌మెంట్' విధానానికి మార్చనుంది. ఈ కొత్త విధానం రెండు దశల్లో అమలు కానున్నట్టు పేర్కొంది. మొదటి దశ(అక్టోబర్ 4, 2025 - జనవరి 2, 2026)లో ఉదయం 10:00 నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు ఒకే ప్రెజెంటేషన్ సెషన్ ఉంటుంది.బ్యాంక్ బ్రాంచ్‌లకు వచ్చిన చెక్కులను వెంటనే స్కాన్ చేసి క్లియరింగ్ హౌస్‌కు పంపాలి. డ్రా కావాల్సిన చెక్కులను బ్యాంకులు సాయంత్రం 7:00 గంటలలోపు ఆమోదించాలి లేదా తిరస్కరించాలి. లేకపోతే అవి ఆమోదించబడినట్లు భావించి సెటిల్‌మెంట్‌కు చేర్చబడతాయి. రెండవ దశ(జనవరి 3, 2026)లో చెక్కుల గడువు సమయం ౧౦3 గంటలకు మారుతుంది. అనగా ఉదయం 10:00 నుంచి 11:00 గంటల మధ్య వచ్చిన చెక్కులను మధ్యాహ్నం 2:00 గంటలలోపు ఆమోదించాలి లేదా తిరస్కరించాలి. సెటిల్‌మెంట్ పూర్తయిన తర్వాత, క్లియరింగ్ హౌస్ ఆమోదం/తిరస్కరణ సమాచారాన్ని ప్రెజెంటింగ్ బ్యాంక్‌కు పంపుతుంది.

# భారీ వర్షాలు..

## వణుకుతున్న భాగ్యనగరం.. తెలుగు రాష్ట్రాల్లో దంచికొడుతున్న వానలు..

- తెలంగాణలో పలు జిల్లాలకు రెడ్ అలర్ట్..
- మిర్యాలగూడ-సూర్యాపేట మధ్య నిలిచిపోయిన రాకపోకలు
- వేములపల్లి మం. లక్ష్మీదేవిగూడెం వద్ద ఉద్ధృతంగా ప్రవహిస్తున్న వాగు
- పలు గ్రామాలకు నిలిచిన రాకపోకలు
- రాత్రి కురిసిన భారీ వర్షానికి ఇరువైపుల కూలిన సైడ్ వాల్
- అడ్డాకుల మండలంలో తిమ్మక్కవాగు ఉద్ధృతికి నిలిచిన రాకపోకలు



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో భాగ్యనగరం భయంతో వణుకుతోంది. వర్షాల ధాటికి హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి. లోతట్టు ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయి. జనజీవనం స్తంభించిపోయింది. అధికారులు సహాయక చర్యలు చేపడుతున్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ.. సమస్యలకు పరిష్కారం చూపుతున్నారు. ఈ మేరకు అధికారులు మూసీ పరివాహక ప్రాంతాల్లో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఈ నేపథ్యంలో హిమాయత్ సాగర్ 10 గేట్లను అధికారులు తెరిచారు. దీంతో - మిగతా3లో



### భారీ వర్షాలు.. ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా

## ముందస్తు చర్యలు చేపట్టాలి

- సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు రూ.కోటి విడుదల
- సెలవులో ఉన్న అధికారులు, సిబ్బందిని వెనక్కి పిలిపించాలి
- వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు మంత్రి ఆదేశాలు
- వచ్చే 3 రోజుల్లో భారీ వర్షాల దృష్ట్యా జాగ్రత్త చర్యలు చేపట్టాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్

వర్షాల వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో భారీ వర్షాలు, సహాయక చర్యలపై ఆయన కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షలో సీఎస్ రామకృష్ణారావు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు రూ.కోటి విడుదల చేస్తున్నట్లు తెలిపారు. - మిగతా3లో



### పాక్ నేతలు, అధికారుల

## ప్రేలాపనలు!

- తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించిన భారత్..!
- ఎలాంటి దుస్సాహసానికి దిగినా హానికర పరిణామాలుంటాయి
- తప్పులు కప్పిపుచ్చుకునేందుకు, వైఫల్యాలను దాచేందుకు భారత్‌పై విషం చిమ్మడం పాకిస్తాన్‌కు అలవాటే
- పాకిస్తాన్ యుద్ధోన్మాద, ద్వేషపూరిత వ్యాఖ్యలు కొత్తవేం కాదు

### మీరేమైనా యుద్ధానికి వెళ్తున్నారా?

## వాహనాలకు ఆ రంగులేంటి?



- హైడ్రా తీరుపై మరోసారి హైకోర్టు ఆగ్రహం
- తీరు మార్చుకోకుంటే కఠిన నిర్ణయాలు
- చెరువులు, ప్రభుత్వ భూముల రక్షణ పేరుతో ప్రజలను అవస్థలకు గురిచేయడం, హడావుడి చేయడం ఎందుకని
- తదుపరి ఆదేశాలిచ్చే వరకు స్టేటస్‌కో ఆదేశాలు పాటించాలని చెప్పినా వినకపోవడంపై ఆగ్రహం

హైదరాబాద్

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ సర్వే నంబర్ 37, 38/1లో 1.07 ఎకరాల భూమిపై ఎందుకంత దూకు డుగా వెళ్తున్నారని హైడ్రా (హైదరాబాద్ విపత్తు ప్రతిస్పందన, ఆస్తి సంరక్షణ విభాగం) కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను హైకోర్టు ప్రశ్నిం చింది. తదుపరి ఆదేశాలిచ్చే వరకు స్టేటస్‌కో ఆదేశాలు పాటించాలని చెప్పినా వినకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది కోర్టు ధిక్కరణ కిందకే వస్తుందని, కొందరు దీన్ని వాడుకుని ప్రజాధనాన్ని వృథా - మిగతా3లో



## కిష్త్వార్‌లో క్లౌడ్ బరస్ట్..

- 33 మంది మృతి.. 220మంది గల్లంతు
- కిష్త్వార్ జిల్లాలోని చషోటీ ప్రాంతాన్ని వరదలు ముంచెత్తాయి
- రోడ్లన్నీ కొట్టుకుపోయాయి. స్థానికులు ఏర్పాటు చేసుకున్న గుడారాలు ఎగిరిపోయాయి.

## రేవంత్ సర్కార్ విఫలం అయింది




- తెలంగాణ వరుసగా రెండో నెల కూడా ద్రవ్యోల్బణంలోకి జారుకుంది
- ఆర్థిక వ్యవస్థ రివర్స్ గేర్‌లో ఉందనడానికి ఇది ప్రమాదకరమైన సంకేతం
- డిమాండ్ కుప్పకూలిపోతున్నా.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పక్క నుండి చూస్తోంది



### తొలగించిన 65 లక్షల

## ఓటర్ల జాబితాను బహిర్గతం చేయండి

- ఓటర్ల జాబితా సవరణపై మరోసారి సుప్రీంకోర్టు అసంతృప్తి
- ఆ 65లక్షలకు పైగా ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలి
- అదే సమయంలో వారిని ఎందుకు తొలగించారో పేర్కొంటూ వివరణతో కూడిన ఆ లిస్టును పబ్లిక్‌లోకి తీసుకురావాలి



## పుతిన్ నాతో సమావేశానికి అంగీకరించడానికి కారణం అదే!

- భారత్‌పై విధించిన సుంకాల వల్లే పుతిన్ చర్చలకు అంగీకరించారని ట్రంప్ వ్యాఖ్య
- రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ నిలిపివేసేందుకే ఈ చర్య
- భారత్ ఉత్పత్తులపై 50 శాతం వరకు పెరిగిన అమెరికా టారిఫ్‌లు
- ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపేందుకు తక్షణ శాంతి ఒప్పందమే తన లక్ష్యమన్న ట్రంప్
- అలాస్కాలో శుక్రవారం ట్రంప్-పుతిన్ మధ్య కీలక భేటీ
- అమెరికా చర్యలు అన్యాయమంటూ స్పందించిన భారత ప్రభుత్వం

# తెలంగాణలో ఏఐ సృజనాత్మక కేంద్రం

- మూడేళ్లలో 10వేలకు పైగా ఉద్యోగావకాశాలు
- తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు ప్రభుత్వం నిర్ణయం
- మూడేళ్లలో 50 వేల మందికి పైగా నైపుణ్య శిక్షణ
- 10 వేలకుపైగా ఉద్యోగావకాశాలు
- ఏఐ యూనివర్సిటీ కూడా ఏర్పాటు



హైదరాబాద్

అంతర్జాతీయంగా కృత్రిమ మేధ రాజధానిగా తెలంగాణను తీర్చిదిద్దే దిశగా తెలంగాణ ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. ఏఐ పరిశోధన, ఆవిష్కరణలు, అభివృద్ధి, వాణిజ్యంలో రాష్ట్రాన్ని ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలబెట్టాలనే లక్ష్యంతో 'తెలంగాణ ఏఐ సృజనాత్మక కేంద్రం' (తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్-టీఏఐహెచ్) స్థాపించాలని సర్కార్? నిర్ణయించింది. ఇప్పటికే రాష్ట్రంలో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఉంది. ఏఐ ఇన్నోవేషన్, ఏఐ స్టార్టప్స్ ఇలా వేర్వేరు గ్రూపులుగా పనిచేస్తున్నాయి. - మిగతా3లో



## ఒంటరి వృద్ధులకు పోలీస్ భరోసా

- వారి కోసం ప్రత్యేక కేర్ డెస్క్ ఏర్పాటు
- వృద్ధుల సమస్యల పరిష్కారానికి రాచకొండ పోలీసుల నూతన కార్యక్రమం
- వృద్ధుల సంక్షేమానికి పోలీస్ కమిషనరేట్ చేయూత
- ఆగస్టు 15 నుంచి 'సీనియర్ సిటిజన్ కేర్ అండ్ కన్సర్న్ డెస్క్' ప్రారంభం

హైదరాబాద్

సమాజంలో ప్రస్తుతం అనేక మార్పులు జరుగుతున్నాయి. చాలా మంది ఉమ్మడి కుటుంబాల నుంచి విడిగా ఉండేందుకు ఇష్టపడటం, పిల్లలు ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లడం వంటి కారణాల వల్ల ఒంటరిగా నివసించే వృద్ధుల సంఖ్య - మిగతా3లో

# బీటీ రోడ్డు మరియు హై లెవెల్ బ్రిడ్జి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పాయం వెంకటేశ్వర్లు

**అశ్వాపురం, ఆగస్టు 14 సామాన్యుడి అస్త్రం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం గొల్లగూడెం నుండి సర్వాయి పాడు బంజర వరకు నూతనంగా నిర్మించబడిన ఒక కోటి 40 లక్షల రూపాయల వ్యయంతో బిటి రోడ్డు మరియు హై లెవెల్ బ్రిడ్జి ను ప్రారంభించిన పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్న గత ప్రభుత్వం పట్టించుకోని ఈ యొక్క రోడ్డు మరియు హై లెవెల్ బ్రిడ్జి పనులను యుద్ధ ప్రాతిపధకన పూర్తిచేసి అందుబాటులోకి తీసుకొచ్చిన ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వమని తెలిపారు. గ్రామ ప్రజలతో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రభుత్వ పథకాలు అయినటువంటి కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పథకం, రైతు బీమా, రైతు భరోసా, రెండు లక్షల రూపాయల రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా (రైతు కూలీలకు), 200 యూనిట్ల కరెంటు బిల్లు ఫ్రీ, 500 కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత ప్రయాణాలు, ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం లాంటి పథకాల గురించి వివరించగా గ్రామస్తులు ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తర్వాత మాకు ఎంతో మేలు జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మార్వో మణిధర్, ఎంపీడీఓ రవీంద్ర ప్రసాద్, సీడీపీఓ రేవతి, విద్యుత్ శాఖా సబ్ ఇంజినీర్ మణిదీప్, ఐటీడీఏ డిఈ మధుకర్, ఏ ఈ ఐవియన్ ప్రసాద్, మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, ఓరుగంటి రమేష్ బాబు, భూ రెడ్డి వెంకట్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తోట సత్యనారాయణ, ఆవుల రవి, తూము వీరరాఘవులు, తెల్లం వీరభద్రం, ఎండీ.షరీఫ్, తాటి సుజాత, పోడియం అనిల్, బొబ్బాల నగేష్, బొబ్బాల వీరన్న, హర్ష నాయక్, గొల్లపల్లి నరేష్, కోలా శశికాంత్, గుర్రం తిరుపతి, రావులపల్లి నరసింహారావు, వల్లేపోగు బాబు, పద్దం నరసింహారావు, ఎస్.కె. షారుక్ పాషా, బొబ్బాల సాయి తదితర కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



# బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి






- క్రమశిక్షణ తో ప్రజల్లో పోలీసుల పట్ల గౌరవం పెంచే విధంగా నిజాయితీగా పనిచేయాలి
- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్

**సామాన్యుడి అస్త్రం న్యూస్ గోదావరిఖని ఆగష్టు 14** పోలీసుల మర్యాదలు పెంపొందించే విధంగా క్రమశిక్షణ తో నిజాయితీగా పోలీస్ అధికారులు పనిచేయాలని , పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు బాధితుల పిర్యాదు లపై తక్షణమే స్పందించాలని పోలీస్ అధికారులు రామగుండం పోలీస్ కమిషనర్ సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ ఈరోజు గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీల కై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్ కు స్టేషన్ పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్ల వివరాలు, వారు పై ఉన్న కేసుల వివరాలు, ప్రస్తుత పరిస్థితులు, వారి కదలికల గురించి, అనుమానితులు, కేడీ, డిసిల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిస్సింగ్, ఇతర నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా ఫిర్యాదులకు స్పందించాల్సిన బాధ్యత అందరిపై ఉంది అని సీపీ తెలిపారు. గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ అధికారులు సిబ్బంది యొక్క పనితీరుని సిపి అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో సీపీ, డీసీపీ చేతుల మీదుగా మొక్కలను నాటారు. ఈ తనిఖీల్లో పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఏసీపీఎం రమేష్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రవీందర్, ఎస్సైలు భూమేష్, రమేష్ లు పాల్గొన్నారు.

# మానవుల్లో మానవత్వం మంట కలిసిందా

కన్నపేగు బంధాన్ని మరిచిన కొడుకు

వయోభారంతో ఆరోగ్యం సహకరించక మంచాన పడ్డ కన్న తల్లిని పట్టించుకోని కొడుకు

కొడుకుకు సింగరేణి ఉద్యోగం ఇచ్చిన తండ్రి. అయినా దిక్కుతోచని స్థితిలో ఆ వృద్ధ దంపతులు.

కన్న కొడుకే కసాయిలా మారి తల్లిదండ్రులను పట్టించుకోకుండా సకల భోగాలు అనుభవిస్తూ

ఆరోగ్యం క్షీణించి చావు బతుకుల మధ్య ఉన్న తల్లిని పట్టించుకోవటం లేదని ఆవేదన చెందుతున్న ఆ తండ్రి




**మణుగూరు, ఆగష్టు 14 సామాన్యుడి అస్త్రం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో హృదయ విచారకర ఘటన చోటు చేసుకుంది. అమ్మ నాన్నలను మంచిగా చూసుకో అని ఎంతమంది పెద్దలు చెప్పినా పట్టించుకోకుండా వారిని నానా ఇబ్బందులు పెడుతున్న కొడుకు పై చట్ట పరమైన చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయాలని వేడుకుంటున్న వృద్ధ దంపతులు. మణుగూరు మండలం రైల్వే గేట్ వద్ద నివాసం ఉంటున్న సింగరేణి రిటైర్డు వృద్ధ దంపతులు ఓర్సు బాలకోటి అచ్చమ్మ దంపతులు. వీరికి నలుగురు సంతానం ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు. చిన్న కొడుకు కొన్ని సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా పెద్ద కుమారుడు తన ప్రేమ వివాహము కోసం తన తండ్రి సింగరేణి ఉద్యోగం 12 సంవత్సరాలు సింగరేణి లో ఇంకా చెయ్యడానికి కాల పరిమితి ఉన్నా తండ్రి కి మాయ మాటలు చెప్పి కుటుంబ సభ్యుల ప్రమేయం లేకుండా ఉద్యోగం తీసుకున్నాడు. అంతే అప్పటి నుండి తల్లిదండ్రులను పట్టించుకోవటం మరిచి బోగభాగ్యాలు అనుభవిస్తున్న పెద్ద కుమారుడు ఇప్పుడు వారి వయసు పై పడటంతో ఎవరు పట్టించుకోక తల్లి అచ్చమ్మ చావుబ్రతుకుల మధ్య కొట్టు మిట్టాడుతుంది. చూసుకొనే వాళ్ళు లేక ఆ దంపతులు అనారోగ్యంతో మంచాన పడి బాధ పడుతున్నారు. స్థానిక పెద్దలు ఎన్నిసార్లు చెప్పినా తన వైఖరి మార్చుకోకుండా వృద్ధ దంపతులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. ఈ సమయం లో అండగా ఉండాలిసిన తనయుడు కసాయి గా ప్రవర్తించడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం ఆ కొడుకు ఉండేది స్థానిక ఎమ్మెల్యే ఇంటి పక్కనే పెద్ద బంగ్లా ఇంటిలో నివసిస్తున్నారు. ఎమ్మెల్యే మందలించినా, పోలిస్టేషన్ కి వెళ్ళి ఎన్ని సార్లు చెప్పుకున్న వాళ్ళ గోడు కనీసం లెక్క చెయ్యడం లేదు. ఈ మధ్యనే తల్లి అచ్చమ్మ కి ఆరోగ్యం బాగోలేక మణుగూరు సింగరేణి హాస్పిటల్ లో జాయిన్ అయ్యింది. అక్కడ తన పరిస్థితి క్షికించడంతో కొత్తగూడెం సింగరేణి ఆసుపత్రికి తీసుకొని వెళ్ళారు. అక్కడ కూడా తన పరిస్థితి బాగోలేక పోవడం తో వెంటనే హైదరాబాద్ ఆసుపత్రి కి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడం తో అచ్చమ్మ నీ వెంటిలేషన్ మీద ఉంచినట్లు తండ్రి తెలిపారు. హైదరాబాద్ లో ఉన్న తల్లి పరిస్థితి గురించి వివరించాలని కొడుకు కి ఎన్ని సార్లు ఫోన్ చేసినా కొడుకు ఫోన్ లిఫ్ట్ చెయ్యటం లేదు, ఆ ఆసుపత్రి వాళ్ళు ఫోన్ చేసినా సమాధానం చెప్పేవాడు కాదు. ఆసుపత్రికి వచ్చి చూడటానికి ఎవరు లేక ఆ వృద్ధ దంపతులు నరక యాతన అనుభవస్తున్నారు. అచ్చమ్మ ఆక్సిజన్ లేకపోతే ఊపిరి పీల్చడం కష్టం అవుతుంది అని డాక్టర్లు చెప్తున్నారు. అయినా కొంచెం కూడా కనికరం లేకుండా ఈ పెద్ద కొడుకు వాళ్లు చస్తే చావనివ్వండి అంటూ కొందరు బంధువులతో సమాధానం చెప్తూ వాళ్ళని అసలు పట్టించుకోవడం లేదని సమాచారం. ఆ వృద్ధ దంపతులు ఇరువురు ఏడ్చుకుంటూ వాల్ల గోడును ఎవరి కి చెప్పుకోవాలో తెలియక కొన్ని రోజుల నుండి ఆసుపత్రి లోనే వుంటున్నారు. మానవతా దృక్పథంతో సింగరేణి అధికారులు లేదా పోలీసులు వారు హ్యూమన్ రైట్స్ వారు జోక్యం చేసుకుని ఆదుకోవాలని వృద్ధ దంపతులు వేడుకుంటున్నారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చొరవతీసుకొని ఈ దుర్మార్గుడి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకునే విధంగా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరుకుంటున్న ఆ వృద్ధ దంపతులు మరియు కుటుంబ సభ్యులు. బాధితుల ఫోన్ నెంబర్ ఓర్సు బాలకోటి 81421 89142

## మూడు రకాల పప్పులతో పది అడుగుల భారీ మువ్వన్నెల జెండా

చిత్రించి దేశభక్తిని చాటుకున్న రామకోటి రామరాజు

ఎ తల్లి నినుకన్నదో ఆ తల్లినే కన్న భూమిగొప్పది



79వ స్వాతంత్ర దినోత్సవం శుభ సందర్భంగా వినూతన ఆలోచనతో 3రకాల పప్పు ధాన్యాలను ఉపయోగించి రేపరేపలాడే మువ్వన్నెల జెండాను 10అడుగుల పొడవుతో అత్య అద్భుతంగా చిత్రించి గురువారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి దేశభక్తిని చాటుకున్నారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక మన భారతదేశం అన్నారు. ఎ తల్లి నినుకన్నదో ఆ తల్లినే కన్న భూమి గొప్పదన్నారు. అలాంటి భరతభూమి చిత్రాన్ని నా కళతో ప్రతి సంవత్సరం కొత్త ఆలోచనతో చిత్రించి తల్లి ఋణం తీర్చుకునే అవకాశం రావడం నా అదృష్టం అన్నారు. కాషాయంకు ఎర్రపప్పు, తెలుపుకు బియ్యం, ఆకుపచ్చకు పెసరపప్పు వాడనని తెలిపారు.ం

## పొంగిపోరలుతున్న తుమ్మలవాగు పరిశీలించిన లకావత్ గిరిబాబు



**సామాన్యుడు అస్త్రం (ఆగస్ట్ 14)**బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు వర్ష బాధితులకు అండగా నిలవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు ఇచ్చిన పిలుపు మేరకు ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ గారి ఆదేశాల మేరకు వైరా నియోజకవర్గం, జూలూరుపాడు మండలంలో క్షేత్ర స్థాయిలో పర్యటించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అనేక ప్రాంతాలు జలమయమై, లోతట్టు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విపత్కర పరిస్థితుల్లో బాధితులకు అండగా నిలవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు తాత మధుసూదన్ గారి ఆదేశాల మేరకు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు జూలూరుపాడు మండలంలోని నర్సాపురం బేతలపాడు రోడ్డు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ చాపలమడుగు రామ్మూర్తి, లకావత్ హేమ్లా, బీఆర్ఎస్ పార్టీ నాయకులు భూక్యా సేవా యువజన నాయకులు మరియు తదితరులు నాయకులుం

## రైతుల గొంతుకగా నిలిచిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అక్రమ అరెస్టుని తీవ్రంగా ఖండిస్తున్నాం

స్వేరోస్ జిల్లా అధికార ప్రతినిధి ఆకినపల్లి ప్రవీణ్



**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ :** అధికారంలోకి రావాలని అడ్డగోలు హామీ ఇచ్చి పోడు భూములకి పట్టాలు ఇస్తామని మాయమాటలు చెప్పి ఆసిఫాబాద్ జిల్లాలో రైతులని నమ్మించి అధికారంలోకి వచ్చాక రైతుల చేతులకి సంకెళ్లు వేస్తున్న ఈ ప్రభుత్వానికి బాసటగా నిలిచి ఆసిఫాబాద్ జిల్లా దిందా గ్రామ ప్రజలకి పోడు భూముల పట్టాలు వెంటనే ఇవ్వాలని శాంతియుతంగా నిరసన తెలుపుతున్న భారత రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని మరియు ఇతర నాయకులని అక్రమంగా అరెస్టు చేస్తూ, ఓటేసి గెలిపించిన రైతుల చేతులకి సంకెళ్లు వేస్తూ జైలుకు ఈడ్చుకొని పోయిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో పతనం అవుతుంది అని హెచ్చరిస్తూ వెంటనే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని మరియు ఇతర నాయకులు విడుదల చేయాలని స్వేరోస్ ఇంటర్నేషనల్ తరపున డిమాండ్ చేస్తున్నాం.

## శాలపల్లిలో శ్రీ కృష్ణ జన్మష్టమి వేడుకలు.




**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ :** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలంలోని శాలపల్లి గ్రామంలో గురువారం రోజు శ్రీ కృష్ణ జన్మష్టమి సందర్భంగా ఎంపీపీస్ శాలపల్లి యందు ఘనంగా వేడుకలు నిర్వహించారు. పిల్లలు ఎంతో ఉత్సాహంగా ఉట్టి పగలగొట్టి ఆనందం వ్యక్తం చేశారు. అమ్మాయిలు గోపికమ్మలు, యశోదమ్మలుగా కూడా యాక్ట్ చేసి తల్లిదండ్రులు గ్రామస్తుల మన్ననలు పొందారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ సర్పంచ్ శారదా ప్రవీణ్, పద్మశాలి సంఘం అధ్యక్షులు వేముల రమేష్, గ్రామస్తులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. అలాగే ప్రధానోపాధ్యాయులు పి.శారదా విజేతలకు అభినందనలు తెలియజేశారు.

సామాన్యుడి అస్త్రం
తెలుగు దినపత్రిక

# ఈరోజు జమ్మికుంట పట్టణంలో దేశిని కోటి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి దేవస్థానంలో అయ్యప్ప స్వామి మాల వేసుకున్న స్వాములకు భిక్ష పెట్టడం జరిగింది





**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి వినయ్ ఇల్లంతకుంట మండలం** సందర్భం రేపు 15వ తారీకు రోజున మన ప్రియతమ నాయకుడు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు జన్మదిన సందర్భంగా ఈరోజు అయ్యప్ప స్వాములకు బిక్ష పెట్టడం జరిగింది. దేశిని కోటి మాట్లాడుతూ వోడితల ప్రణవ్ బాబు ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటికీ నిరంతరం హుజురాబాద్ నియోజకవర్గం లో ప్రజా సమస్యలు పట్టించుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను నిరుపేద కుటుంబాలకు చేరేలా చేస్తూ నిరంతరం ప్రజల కోసం అందుబాటులో ఉంటూ పనిచేస్తున్నాడు ఇంచార్జ్ మినిస్టర్ కోటాలో నిధులు కూడా తీసుకొచ్చి హుజురాబాద్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేస్తున్నారు రానున్న రోజులలో ఆయన ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో చల్లగా ఉండాలని రానున్న రోజుల్లో తను ఉన్నతమైన పదవులు రావాలని ఆ భగవంతుని అయ్యప్ప స్వామిని వేడుకున్నాం ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎస్సీ సెల్ రాష్ట్ర కోకన్వీనర్ దొంత రమేష్ .పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సదానందం మాజీ కౌన్సిలర్ బొంగోని వీరన్న పొన్నగంటి సారంగం. దేవస్థాన డైరెక్టర్ మర్రి రామిరెడ్డి కు దాడి తిరుపతి. యూత్ కాంగ్రెస్ నాయకుడు పర్లపెల్లి నాగరాజ్ .పంజాల అజయ్. దేవునూరి వినయ్. ఆరెల్లి సంపత్ .మైస మహేందర్ వినయ్ శివ కృష్ణ సునీల్ తదితరులు పాల్గొన్నారు

# వొడితల ప్రణవ్ జన్మదినం సందర్బంగా అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేసిన దేశిని కోటి .

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులూ దేశిని కోటి , దొంత రమేష్ .

**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్** : జమ్మికుంట పట్టణంలో దేశిని కోటి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి దేవస్థానంలో అయ్యప్ప స్వామి మాల వేసుకున్న స్వాములకు భిక్ష ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సందర్భంగా రేపు 15వ తారీకు రోజున హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు జన్మదిన సందర్భంగా ఈరోజు అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు చేయడం జరిగింది. దేశిని కోటి మాట్లాడుతూ వోడితల ప్రణవ్ బాబు ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటికీ నిరంతరం హుజురాబాద్ నియోజకవర్గం లో ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను నిరుపేద కుటుంబాలకు చేరేలా నిరంతరం ప్రజల కోసం అందుబాటులో ఉంటూ పనిచేస్తున్నాడు ఇంచార్జ్ మినిస్టర్ కోటాలో నిధులు తీసుకొచ్చి హుజురాబాద్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేస్తున్నారు రానున్న రోజులలో ఆయన ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో చల్లగా ఉండాలని రానున్న రోజుల్లో తనకు ఉన్నతమైన పదవులు రావాలని ఆ భగవంతుని అయ్యప్ప స్వామిని వేడుకున్నాం ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎస్సీ సెల్ రాష్ట్ర కోకన్వీనర్ దొంత రమేష్ .పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సదానందం మాజీ కౌన్సిలర్ బొంగోని వీరన్న పొన్నగంటి సారంగం,దేవస్థాన డైరెక్టర్ మర్రి రామిరెడ్డి , దాడి తిరుపతి, యూత్ కాంగ్రెస్ నాయకుడు పర్లపెల్లి నాగరాజ్ పంజాల అజయ్ దేవునూరి వినయ్ ఆరెల్లి సంపత్ మైస మహేందర్ వినయ్ శివ కృష్ణ సునీల్ తదితరులు పాల్గొన్నారు.








# గంగాపురి స్టేజి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

- లారీ ద్విచక్ర వాహనం ఢీ
- అక్కడికక్కడే మృతి చెందిన ద్విచక్ర వాహనదారుడు

**సామాన్యుడి అస్త్రం న్యూస్ గోదావరిఖని ఆగస్టు 14:** మంథని మున్సిపాలిటీ పరిధిలోని నాలుగవ వార్డు గంగపురి చౌరస్తా ప్రమాదాలకు నెలవుగా మారింది. గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు లారీ (ఏపీ 15 ఎక్స్ 7254) ద్విచక్ర వాహనం యమహా (ఆర్ 15) ఢీకొన్న సంఘటనలో పెద్దపల్లి మండలం కనగర్తి గ్రామానికి చెందిన ద్విచక్ర వాహనదారుడు వెంకటేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. వెంకటేష్ (మృతుడు) ద్విచక్ర వాహనంపై మంథని కి వచ్చి పెద్దపల్లి వైపు వెళుతుండగా ఈ సంఘటన జరిగింది. ద్విచక్ర వాహనంపై ఇద్దరు ప్రయాణిస్తుండగా ఒకరు అక్కడికి అక్కడే మృతిచెందగా మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు . క్షతగాత్రున్ని ప్రైవేటు అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు. గతంలో నార్ల వెంకటేష్ సైకిల్ పై వెళ్తుండగా ఇదే చోట లారీ ఢీకొని మృత్యువాత పడ్డాడు. మల్హర్ రావు మండలం, తాడిచెర్ల కు చెందిన ఒక వ్యక్తి గంగపురిలో తన బంధువుల దశదినకర్మకు హాజరై తిరిగి వెళుతుండగా గంగాపురి స్టేజి వద్ద బస్సు ఢీకొని చికిత్స పొందుతూ మృతి చెందాడు.ఈ సంవత్సరం ప్రథమార్థంలో బోయిన్ పేట్ కు చెందిన యువకుడు కారు, ట్రాక్టర్ ఢీకొని మృతి చెందాడు. ఇన్ని దుర్ఘటనలు జరిగి ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్న ప్రజా ప్రతినిధులు గాని సంబంధిత అధికారులు గంగాపురి స్టేజి వద్ద ఎలాంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గంగాపురిని ఆనుకొని సత్యసాయి రైస్ మిల్లు ముందు ప్రమాదకరమైన మూల మలుపు ఉన్నది. అక్కడ కూడా ఎలాంటి హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో ప్రమాదాలకు కారణం అవుతున్నది. ప్రధాన రహదారి విస్తరించిన సందర్భంలో వాహనాల రాకపోకలు పెరగడం, వాహనదారులు అతివేగంతో వెళ్లడం ప్రమాదాలకు హేతువుతున్నది. గంగాపురి స్టేజి



నుంచి ముత్తారం వైపు వెళ్లే రహదారిలో ఎస్ ఆర్ మల్టీప్లెక్స్ సినిమా థియేటర్, ఆర్ ఆర్ గార్డెన్స్ ఉండడంతో వాహనాల రాకపోకలతో రద్దీగా మారింది. ఇక్కడ చౌరస్తా వద్ద ఎలాంటి హెచ్చరిక బోర్డులు గాని స్పీడ్ బ్రేకర్లు గాని లేకపోవడంతో వాహనదారులు ఇష్ట రీతిన వెలుతు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డులతో పాటు స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# అశ్వాపురం మండలంలో ఆదివాసి కష్టాలు తీర్చిన ఏకైక నాయకుడు రేగా కాంతారావు

**అశ్వాపురం, ఆగస్టు 14 సామాన్యుడి అస్త్రం:** గత ప్రభుత్వ హయాంలో అశ్వాపురం మండలానికి ఎన్నో కోట్ల నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసిన నాయకుడు మాజీ శాసనసభ్యుడు రేగా కాంతారావు. ఈరోజు వర్షాకాలం వచ్చిందంటే గొందిగూడెం నుండి సుమారు 10 గ్రామాల ప్రజలు అశ్వాపురం రావాలంటే ఇసుక వాగు పడి ఎంతో ఇబ్బంది పడేవారు. తుమ్మలచెరువు లోతు వాగు పడి రాకపోకలకు ఇబ్బందులు పడేవారు అలాంటి గ్రామాలకు కోట్ల రూపాయలు నిధులు తీసుకొచ్చి రెండు బ్రిడ్జిలు మంజూరు చేయించిన ఘనత ఆ నాయకుడిది. సర్వాయిపాడు బంజర గ్రామానికి రోడ్డు లేక ఎంతో నరకయాతన పడేవారు అలాంటి మారుమూల గ్రామానికి కూడా రోడ్డు బ్రిడ్జి మంజూరు చేయించిన ఘనత ఆ నాయకుడుది. అలాగే మిట్టగూడెం నుండి కుమ్మరిగూడెం వరకు సుమారు ఆరు కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు వేయించిన ఘనత ఆ నాయకుడిది. ఎంతోమంది గిరిజనులకు పోడుభూములపట్టాలు ఇప్పించిన ఘనత ఆ నాయకుడిదే అలాగే రైల్వే స్టేషన్ రోడ్డు రామచంద్రాపురం నుండి కొత్తూరు రోడ్డు నెల్లిపాక బ్రిడ్జి ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత ఆ నాయకుడిది కానీ మా చింతిర్యాల గ్రామానికి బీటి రోడ్డు సుమారు రెండు కోట్ల 42 లక్షలతో ప్రపోజల్ పంపించడం జరిగింది సుమారు నాలుగు గ్రామపంచాయతీల ప్రజలు 5000 మంది జనాభా 3,000 మంది ఓటర్లు నిత్యం రద్దీగా తిరిగే గ్రామాలకు రోడ్డు లేక ఎంతో నరకయాతన పడుతూ ఉంటే గెలిచి 20 నెలలు అయినా ఈ రోడ్డుకు ఎన్నోసార్లు వచ్చిన కనీసం ఈ రోడ్డును వేయలేకపోతున్న ఈ అధికార పార్టీ ఎమ్మెల్యే ని ప్రభుత్వాన్ని ఏమని అడగాలి ఈ మండలంలో ఏ గ్రామానికైనా మారుమూల ప్రాంతానికైనా రోడ్డు మార్గం ఉన్నది కానీ చింతిర్యాల మరియు కట్టం వారి గూడెం గ్రామానికి రోడ్డు సౌకర్యం లేదు కాబట్టి కలెక్టర్, ఎమ్మెల్యే, స్పందించి వెంటనే రోడ్డు మంజూరు చేయించి పనులు మొదలు పెట్టాలని మా నాలుగు గ్రామపంచాయతీల ప్రజల తరపున తెలియజేస్తున్నామని పినపాక నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెన్న అశోక్ కుమార్ అన్నారు.



## జమ్మికుంట పట్టణంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు .



**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ :** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని కేరళ ఇంగ్లిష్ మీడియం హై స్కూల్ లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు ఈ వేడుకలల్లో విద్యార్థిని విద్యార్థులు వెన్నదొంగ కృష్ణునిగా ,గోపిక , యశోద వేషధారణలో ఉపాధ్యాయులను తల్లితండ్రులను అలరించారు మరియు పాఠశాల ఆవరణంలో ఉట్టికొట్టి విద్యార్థులు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కేరళ ఇంగ్లీష్ మీడియం కరెస్పాండంట్ కె .ఎస్ బెన్నీ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు మన దేశ సంస్కృతి మరియు సంప్రదాయాలు , ప్రజల జీవన విధానాన్ని, విశ్వాసాలను, విలువలను, ఆచారాలను, అలవాట్లను మరియు నమ్మకాలు, కళలు, సాహిత్యం, సంగీతం, నృత్యం, ఆహారం, వస్త్రధారణ, పండుగలు, మరియు ఇతర సాంఘిక ఆచారాలను విద్యార్థులు తెలుసుకోవాలని తెలిపారు . ఈ వేడుకలలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు వారి తలితండ్రులు పాల్గొన్నారు .

## బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు మైలమల సునీల్ మృతి

పట్ల జనగామ శాసనసభ్యులు డా పల్లా రాజేశ్వర్ రెడ్డి ఫోన్ ద్వారా కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇవ్వడం జరిగింది



**జనగామ,ఆగస్టు 14 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** ఈరోజు జనగామ పట్టణంలోని 2 వ వార్డ్ చెందిన బి ఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు మైలమాల సునీల్ నిన్న రాత్రి బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందడం జరిగింది ఇట్టి విషయాన్ని జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి కి తెలియజేయగా వారి కుటుంబాన్ని ఫోన్ ద్వారా పరామర్శించడం జరిగింది అండగా ఉంటానని భరోసా ఇవ్వడం జరిగింది మరియు వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో 2 వ వార్డ్ మాజీ కౌన్సిలర్ వాంకుడోత్ అనిత బి ఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడుగుల నర్సింహులు యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు ఉల్లంగుల సందీప్ వార్డు అధ్యక్షులు మడికొండ నర్సింహాలు సేవెల్లి మధు పానుగంటి సువార్త తదితరులు పాల్గొన్నారు

## జిల్లా కలెక్టర్ ని కలిసిన చేనేత అవార్డు గ్రహీత



**జనగామ,ఆగస్టు 14 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** జిల్లా కలెక్టర్ ని కలిసిన చేనేత అవార్డు గ్రహీత తేదీ 07.08.2025న జాతీయ చేనేత దినోత్సవంను పురస్కరించుకొని హైదరాబాద్ లోని పీపుల్స్ ప్లాజా నందు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన చేనేత దినోత్సవ కార్యక్రమంలో జనగామ జిల్లాలోని వీవర్స్ కాలనీకి చెందిన న్యాలపల్లి విజయప్రకాష్ కు రాష్ట్ర ప్రభత్వం అందించే శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డు గెలుచుకున్నారు. ఈ సందర్బంగా నేడు అనగా 14 ఆగష్టు 2025 న జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అవార్డు గ్రహీత న్యాలపల్లి విజయప్రకాష్ ను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకులు శ్రీమతి చౌడేశ్వరి మరియు వీవర్స్ కాలనీకి చెందిన శ్రీరామ్ శ్రీనివాస్, బిర్రు సత్యనారాయణ,రచ్చ కృష్ణమూర్తి, వంగ యుగంధర్, బొంతపల్లి చిన్న, కాముని సమ్మయ్య పాల్గొన్నారు.

## గానుగుపహాడ్ చీటకోడూర్ వంతెన లు నిర్మించాలి

యాసారపు కరుణాకర్




**జనగామ,ఆగస్టు 14 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** జనగామ మండలం లో నీ వడ్లకొండ గానుగుపహాడ్ వద్ద కొట్టుకుపోయిన కల్వర్టు వద్ద పిల్లర్ల వరకు ఆపిన వంతెన పనులు పూర్తి చేయాలని మరియు యేశ్వంతాపూర్ వాగు మీద చిటకోడూర్ వద్ద భారీ వర్షాల కు గత సంవత్సరం కూలిపోయిన కల్వర్టు యొక్క టెండర్ లు పిలిచి బ్రిడ్జి పనులు ప్రారంభం చేయాలని బ్రిడ్జి సాధన సమితి అధ్యక్షుడు యాసారపు కరుణాకర్ అన్నారు ఈ రోజు దీక్షలు 16 వ రోజు కు చేరుకున్న సందర్భంగా మాట్లాడిన కరుణాకర్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం మరియు అధికారులు ఇప్పటికీ అయినా ప్రజల రవాణా కష్టాలు తీర్చాలి అని అన్నారు.అధికారులు,పాలకుల నిర్లక్షం ఇలాగే కొనసాగితే కలెక్టరేట్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు.దీక్ష లో ఓయు జేఏసీ నేత శివరామ్ గౌడ్, గందమల్ల సదానందం ,జనగామ జిల్లా జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు,కర్ల మనోహర్ రెడ్డి, సిరన్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, గండి నాగరాజు,ముక్క స్వామి,భిక్షపతి,సంపత్ తదితరులు పాల్గొన్నారు

## భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ ఆధ్వర్యంలోజనగామ జిల్లా కేంద్రంలోని స్థానిక నెహ్రూ పార్క్ నుండి బస్టాండ్ చౌరస్తా వరకు భారీ 200 మీటర్ల జాతీయ పథకాన్ని హర్ ఘర్ తిరంగా ర్యాలీ చేయడం జరిగింది







**జనగామ,ఆగస్టు 14 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ ఆధ్వర్యంలోజనగామ జిల్లా కేంద్రంలోని స్థానిక నెహ్రూ పార్క్ నుండి బస్టాండ్ చౌరస్తా వరకు భారీ 200 మీటర్ల జాతీయ పథకాన్ని హర్ ఘర్ తిరంగా ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సౌడ రమేష్ మాట్లాడుతూ ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారీ ఎత్తున ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగా యాత్ర నిర్వహించడం జరిగిందని దేశంలోని ప్రతి పౌరునిలో దేశభక్తి నింపాలని భారతీయులంతా కులాలకు ,మతాలకు అతీతంగా మనమంతా ఒక్కటే అని ప్రపంచానికి చాటి చెప్పాలని మొన్న జరిగిన పహల్గామ్ దాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రవాద స్థావరాలను మట్టుబెట్టిన దేశ భద్రత దళాల పోరాటపటిమను కొనియాడారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కెవిఎల్ఎన్ రెడ్డి ,తిరంగా యాత్ర కన్వీనర్ శశిధర్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ కో కన్వీనర్ కొంతం శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు దేవర ఎల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్, కౌన్సిలర్ హరిచంద్ర గుప్తా, దండ్యాల లక్ష్మారెడ్డి జనగామ పట్టణ బిజెపి అధ్యక్షులు అనిల్, పెద్దోజు జగదీష్, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి,బి.జె.వై.ఎం రాష్ట్ర అధికార ప్రతినిధి చింతకింది సంతోష్,బి.జె.వై.ఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహిపాల్, బి.జె.వై.ఎం రాష్ట్ర నాయకులు నవీన్ కుమార్, సతీష్, నవీన్ రెడ్డి ,శివ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశానికి హాజరైన ప్రణవ్ - పేదోళ్ల సొంత ఇంటి కల ప్రజా ప్రభుత్వం తోనే సాధ్యం .

- పదేళ్ల తర్వాత సొంతింటి కల నెరవేరినవేళ..
- పండగలా గృహ ప్రవేశ వేడుకలు.
- నియోజకవర్గంలోనే మొట్ట మొదటి ఇందిరమ్మ ఇళ్ళ గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన ప్రణవ్.

**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ :** పదేళ్ల నిరీక్షణ తర్వాత సొంతింటి కల నెరవేరడంతో లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం వెల్లివిరుస్తుందని,కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు నిజమైన లబ్ధి చేకూరుతుందని దానికి నిదర్శనం ఇందిరమ్మ ఇళ్లు అని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.గురువారం నాడు నియోజకవర్గంలోనే మొట్ట మొదటి సారిగా వీణవంక మండలం శ్రీరాములపేట గ్రామంలో పైలెట్ ప్రాజెక్ట్ గా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారుడు దేవునూరి రాజేందర్ గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ఒకింత ఉద్వేగానికి లోనయ్యారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే సొంతిల్లు నిర్మించుకోవడానికి కృషి చేసిందని,దీనికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రులు,నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోనే మొట్ట మొదటి గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరవ్వడం సంతోషంగా ఉందని,మంజూరు అయిన ఇళ్లు దాదాపు పూర్తి కావస్తున్నాయని,పదేళ్లలో ఒక్కటంటే ఒక్క ఇల్లు కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం ఇయ్యలేదని,ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే ముగ్గు పోసి నేడు గృహ ప్రవేశ కార్యక్రమం జరుగుతుందని ఇది పనిచేసే ప్రజాప్రభుత్వమని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ళతో పాటు రానున్న రోజుల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా మంజూరు చేస్తామని వాటి ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని నియోజకవర్గానికి ఇచ్చిన 3500 ఇళ్లతో పాటు,అదనంగా మరో వెయ్యి ఇళ్లు కూడా గుంట భూమి లేని నిరుపేదలకు మంజూరు చేస్తామని అన్నారు.రేషన్ కార్డులు,సన్న బియ్యం,మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం,రైతు భరోసా,బోనస్,రుణమాఫీ చేసి





చూపించామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ?బాల్యం నుంచే స్వచ్ఛత పై అవగాహనా కలిగి ఉండాలి .





హుజురాబాద్ మునిసిపల్ కమీషనర్ సమ్మయ్య .

**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ :** సమాజాన్ని, సమాజంలో నివసించే ప్రజల ఆరోగ్యంపై ఎంతో ప్రభావాన్ని చూపే స్వచ్ఛ పరిరక్షణ ఉద్యమం సమాజానికి మేలుకొలుపు లాంటిదని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య అన్నారు. గురువారం హుజూరాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో స్వచ్ఛ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు ' పర్యావరణ పరిరక్షణలో మనం అనుసరించాల్సిన వ్యూహాలు స్వచ్ఛ హుజురాబాద్ లో మన పాత్ర' అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు, గురుకుల పాఠశాలలకు చెందిన 200 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం బాలికల పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కమిషనర్ సమ్మయ్య మాట్లాడుతూ మార్పు అనేది సమాజంలో సహజంగా రాదని మార్పు ఒక్కరితో ప్రారంభమై ఒక ఉద్యమంలా మారుతుందన్నారు. హుజురాబాద్ మున్సిపల్ ప్రాంతాన్ని స్వచ్ఛ హుజురాబాద్ గా మార్చడానికి మున్సిపల్ అధికారులకు తోడుగా ప్రజలు సహకరించాలన్నారు. పరిసరాల పరి శుభ్రత అనేది జీవన విధానంలో ఒక భాగంగా ఉండాలని అప్పుడే ఆ కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. మనం నివసించే మన ప్రాంతాలు పరిశుభ్రంగా లేకపోతే క్రిమి కీటకాల వల్ల వ్యాధులు ప్రబలి అనారోగ్యం బారిన పడతారని చెప్పారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పట్ల అవగాహన ఉండాలని అంతేకాకుండా సమాజం పట్ల బాధ్యతగా ఉన్నప్పుడే స్వచ్ఛ హుజురాబాద్ సాధ్యమవుతుందని అన్నారు. 100 రోజుల స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థుల్లో పరిశు భ్రత పట్ల అవగాహన పెరగడానికి వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. దేశానికి దిశా నిర్దేశం చేసే రేపటి పౌరులైన విద్యార్థులకు పరిశుభ్రత పట్ల అవగాహన పెరగడం వల్ల రాబోయే తరంలో పరిసరాలు బాగుంటాయని పేర్కొన్నారు. పిల్లల్లో పరిశు భ్రత పట్ల అవగాహన పెంచి ఉద్దేశంతో గతంలో స్వచ్ఛ ఎగ్జిబిషన్ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. స్వచ్ఛత మన జీవితంలో ఒక భాగం కావాలని తద్వారా కుటుంబ ఆరోగ్యం మెరుగుపడుతుం అన్నారు. అనంతరం ఎంఈఓ బి శ్రీనివాస్ మాట్లాడుతూ మానవుల అనేక చర్యల వల్ల పర్యావరణం కలుషితమవుతుందని తద్వారా వాతావరణ సమతుల్యత దెబ్బతిని వాతావరణంలో అనేక మార్పులు వస్తున్నాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ పర్యావరణంలో భాగంగా తల్లి పేరుతో ఒక మొక్క నాటి వాటిని సంరక్షిస్తే కుటుంబం, సమాజ పచ్చదనానికి బాటలు వేసినట్లు అవుతుందని అన్నారు. అనంతరం వ్యాసరచన పోటీలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బి తిరుమల, మున్సిపల్ మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాయిత రాములు, ట్రస్మా అధ్యక్షులు వి వెంకటేశ్వర్లు నాయకులు రవీందర్ రెడ్డి, కోటేశ్వరరావు, కిరణ్ కుమార్, రాజ్ కుమార్, ఈశ్వర్ రెడ్డి, స్వామిరావు, సంజీవ్, మారుతి, శ్రీనివాస్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన అలుపెరుగని సీపీఐ పోరాటం

**సిపిఐ జాతీయ నేత కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి**

**కోరుట్ల :** నిరంతరం బడుగు బలహీన వర్గాల పేదల సమస్యలపై నిరంతరం పోరాడేది భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అని సిపిఐ జాతీయ నేత చాడ వెంకట్ రెడ్డి, కలవేని శంకర్ అన్నారు. గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా స్థాయి విస్తృత కార్యకర్తల సమావేశం కోరుట్ల డివిజన్ లోని సి. ప్రభాకర్ భవన్లో సుతారి రాములు అధ్యక్షతన జరిగింది. సిపిఐ జాతీయ నేత చాడ వెంకట్ రెడ్డి, కలవేని శంకర్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 ఏళ్ళు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జగిత్యాల జిల్లాలో జైత్రయాత్ర మాదిరిగా ఎర్రజెండాలతో ప్రదర్శనలు నిర్వహించాలని పార్టీ చరిత్రను ప్రజలకు పల్లె పల్లెకు వివరించాలని పిలుపునిచ్చారు.. ఈ నెల 20 నుండి 22 వరకు మేడ్చల్ జిల్లా కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని ఈ మహాసభలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న వ్యతిరేక చర్యల పైన, కార్మిక, ప్రజా, రైతు సమస్యల పైన చర్చలు జరుపుతామన్నారు. భవిష్యత్తు పోరాట కార్యక్రమాలు ఈ మహాసభలో రూపొందిస్తామని తెలిపారు. వచ్చే నెల



సెప్టెంబర్ 11 నుంచి 17 వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉత్సవాలు అన్ని ప్రాంతాలలో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. తదుపరి సిపిఐ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. నూతన జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం, సహాయ కార్యదర్శిగా ఇరుగురాల భూమేశ్వర్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా వెన్న సురేష్, సుతారి రాములు, ఎండి ముక్రం, ములుగురి హనుమంతు, కొక్కుల శాంత, ఎన్నం రాధా, వెన్న మహేష్, ఎత్తండి భూమయ్య, ఎండి ఉస్మాన్, అక్రమ్, పాషా సనిగారపు ప్రవీణ్, మహమ్మద్ మౌలానా, మల్లాపూర్ రాజన్న తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యదర్శులను శాలువలతో సన్మానించారు.


## కళ్యెం టాటా ఫ్యాక్టరీ వల్ల కల్తీ అవుతున్న పచ్చని పొలాలు

ఫ్యాక్టరీ ద్వారా కలుషితం అవుతున్న పంట పొలాలను సందర్శించిన జనగామ జేఏసీ



**జనగామ,ఆగస్టు 14 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** ప్రజల ప్రాణాలకు హాని కలిగించే ఫ్యాక్టరీని తరలించే వరకు పోరాటం చేస్తామని హె చ్చరిక.. జనగామ జిల్లా లింగాల గణపురం మండలం కళ్లెం గ్రామ పరిధిలో గల టాటా కన్స్యూమర్ ఫ్యాక్టరీ వల్ల కళ్లెం చుట్టుపక్కల పచ్చని పొలాలు కలుస్తమై కలుషితమై పూర్తిగా ప్రాణాంతకమైన కెమికల్స్ పొలాలలో కలిసి పొలాలు పాడైపోవడమే కాకుండా వాటి ద్వారా వచ్చే దాన్యం కూడా కలుస్తమై ప్రజలు అనారోగ్యానికి గురి అవ్వడమే కాకుండా ప్రాణాల మీదికి వస్తుంది. ఈరోజు ఫ్యాక్టరీని సందర్శించిన జనగామ జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు నల్ల రాహుల్ అక్కడ జరుగుతున్న కాలుష్యాన్ని పరిశీలించి ఈ ఫ్యాక్టరీ ద్వారా గాలి కాలుష్యం నీరు కాలుష్యం భూమి కాలుష్యం ఆహారం కాలుష్యం అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు ఇటువంటి ఫ్యాక్టరీలు గ్రామాలకు దగ్గర్లో జనావాసాలకు దగ్గరలో ఉండడం ద్వారా ప్రజలు ఈ ఫ్యాక్టరీ ద్వారా వచ్చే బ్యాక్టీరియా ద్వారా రోగాల బారిన పడతారని త్రాగే నీరు కలుషితం అవుతుందని, సాగు చేసే నీరు కలుషితం అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేసి ప్రజలకు హాని కలిగించే ఇటువంటి ఫ్యాక్టరీని అధికారులు వెంటనే ఇక్కడి నుండి తరలించాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో కలెక్టర్ కి కూడా ఫిర్యాదు చేస్తామని మరియు ఈ ఫ్యాక్టరీని తరలించకుంటే ప్రజా ఉద్యమాలు కూడా చేస్తామని హెచ్చరించారు

## నూతన వధూవరులను ఆశీర్వాదించిన కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్ .



**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ :** ఇల్లందకుంట మండలం చిన్నకోమటిపల్లి గ్రామానికి చెందిన చిట్ల మమత శ్రీనివాస్ కుమార్తె అఖిల కార్తీక్ వివాహం జమ్మికుంట పట్టణంలోని స్వాతి గార్డెన్స్ జరగగా వివాహానికి హాజరై నూతన వధూవరులను కెడిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్ ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిళి రమేష్, మాజీ వైస్ ఎంపీపీ చుక్కా రంజిత్ మాజీ సర్పంచ్ రాజ్ కుమార్ హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ యూత్ ఇంచార్జ్ జెకె అఖిల్ చందు నాగరాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ సురక్షితంగా ఉండాలి వర్షాల నేపథ్యంలో జాగ్రత్తలు పాటించండి జిల్లాలో కొనసాగుతున్న వర్షాల నేపథ్యంలో



**జనగామ,ఆగస్టు 14 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** ప్రజలందరూ సురక్షితంగా ఉండాలి వర్షాల నేపథ్యంలో జాగ్రత్తలు పాటించండి జిల్లాలో కొనసాగుతున్న వర్షాల నేపథ్యంలో అత్యవసర పరిస్థితులు ఎదురైన వెంటనే కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ 24/7 పనిచేస్తుంది భారీ వర్షాల వల్ల రహదారులు ధ్వంసం చెట్లు కూలిపోవడం వంటి విపత్కర పరిస్థితులు ఎదురైన సందర్భంలో వెంటనే కంట్రోల్ రూమ్ నంబర్ కు 9052308621 సమాచారం అందించాలని కోరుతున్నాము జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండి సమస్యలు తక్షణమే అధికారులకు తెలియ జేయగలరు వెంటనే చర్యలు తీసుకొని విధంగా సహకరించాలి. సహకరించగలరు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుకుంటున్నాను

## ఉపాధి కై వచ్చి అనంతలోకాలకు



**అశ్వాపురం, ఆగస్టు 14 సామాన్యుడి అస్త్రం:** అశ్వాపురం మండలం మన్నెకుంట గ్రామంలో విషాదం చోటుచేసుకుంది పొట్టకూటికై వచ్చి అనంతలోకాలకు వెళ్ళిపోయిన సంఘటన మండలంలో బుధవారం చోటు చేసుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రేపల్లె ప్రాంతం నుండి అశ్వాపురం మండలం మొండికుంట గ్రామానికి ఉపాధి కొరకు వరి నాట్లు వేసే నిమిత్తం ఒక 20 మంది ముఠాగా ఏర్పడి వచ్చారు. రోజు లాగానే బుధవారం కూడా ఈ ముఠా నాట్లు వేయటానికి వెళ్లారు. నాట్లు వేస్తుండగా ఏమిలేని లక్ష్మి(57)అనే మహిళ ఒక్కసారిగా కింద పడి పోయినది. వెంటనే ప్రక్కన ఉన్న కూలీలు 108కు సమాచారం ఇచ్చి మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. వైద్యులు వైద్య పరీక్షల అనంతరం అప్పటికే చనిపోయిందని గుండె పోటు ద్వారా మరణించిందని తెలిపారు. ముఠాలో ఉన్న కుటుంబ సభ్యులు వారి మృతదేహాన్ని వారి స్వగ్రామం రేపల్లె కు తరలించారు. ఈ గ్రామానికి పని కోసం వచ్చి చనిపోయిన సంఘటన పలువురు రైతులకు కంటతడి పెట్టించింది.

# బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం:

- తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్.

**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి** కల్వకుర్తి నియోజకవర్గం( కల్వకుర్తి ): కల్వకుర్తి పట్టణ కేంద్రంలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారముని గణేష్ ప్రెస్ మీట్ నిర్వహించి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను అరెస్టు చేయడం చాలా దారుణం అన్నారు రైతులకు మద్దతుగా మాట్లాడినందుకు అరెస్టు చేయడం సరికాదని తెలియజేశారు. రైతులకు అన్యాయం చేస్తూ మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసం అని ఖండించారు. తెలంగాణ రాష్ట్రంలో రైతుల రాజ్యంలో రాక్షస పాలన చేయడాన్ని సహించబోమన్న దారమోని గణేష్ ,పోడు భూముల పరిరక్షించడం రైతుల పక్షాన నినదించడం రైతు కూలీల అక్రమ అరెస్టులను వ్యతిరేకించడం తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంలో ఉండి రైతుల పక్షాన పోరాటం చేసి స్వేచ్ఛ కూడా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో బిఆర్ఎస్ పార్టీకి లేదా అని ప్రశ్నిస్తున్నాం... రైతుల పైన రేవంత్ ప్రభుత్వానికి పోడు భూముల రైతులపైన చిత్తశుద్ధి లేకపోవడం సిగ్గుచేటు. గురువారం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా దిందా గ్రామ పోడు రైతుల అక్రమ అరెస్టులను అడ్డుకున్న బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఇతర నాయకులను అరెస్టు చేయడాన్ని



తీవ్రంగా ఖండిస్తున్నాం. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలంటూ రోడ్డెక్కిన రైతన్నలకు మద్దతు తెలపడమే బిఆర్ఎస్ నాయకులు చేసిన తప్పా?రైతుల చేతులకు బేడీలు వేయడం, అక్రమంగా అరెస్టులు చేయడమే ఇందిరమ్మ రాజ్యమా?కౌటాలా పోలీసు స్టేషన్ లో నిర్బంధించిన ప్రవీణ్ కుమార్ సహా బిఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని కల్వకుర్తి బిఆర్ఎస్వి పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్, పెరుమాండ్ల కృష్ణ, అనిల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యవారిపల్లి వాగు వద్ద పరిస్థితి సమీక్షించిన ఎంపీడీవో బన్సీలాల్





అధికార బృందం, గ్రామస్తులతో పరిస్థితి పై సమీక్ష

వాగు ఎవరు దాటవద్దని సూచించిన ఎంపీడీవో

యువ నాయకుడు భరత సింహారెడ్డి ఆధ్వర్యంలో యువకుల పహారా

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం అయ్యవారిపల్లి గ్రామ వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో అధికారులు చర్యలు చేపట్టారు. షాద్ నగర్ అయ్యవారిపల్లి గ్రామాల మధ్య రాకపోకలు స్తంభించాయి. వాగు కుదిరితిగా ప్రవహిస్తున్నడంతో ఫరూక్ నగర్ మండల ఎంపీడీవో బన్సీలాల్ ఆధ్వర్యంలో గ్రామ సెక్రెటరీలు ముజఫర్నిసా బేగం, జైపాల్ రెడ్డి తదితరులు భారీకేట్లు ఏర్పాటు చేసి గ్రామస్తులకు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. ఆయా గ్రామాల ప్రజలు వాగు దాటవద్దని ఎంపీడీవో బసీలాల్ గ్రామస్తులకు సూచించారు. అయ్యవారిపల్లి గ్రామ నాయకుడు భరత్ సింహారెడ్డి తదితర గ్రామ నాయకులు యువకులతో ఎంపీడీవో బన్సీలాల్ మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామ నాయకుడు భరత్ సింహారెడ్డి మాట్లాడుతూ భారీ గేట్లు ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు ఎవరు ఎటువైపు రారని వాగు దాటకుండా యువకులు కూడా ఇక్కడ చొరవ చూపుతారని తెలిపారు. వాగు వచ్చినప్పుడల్లా ఆయా గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోతాయని త్వరలోనే పరిష్కారం లభిస్తే బ్రిడ్జి నిర్మాణం పూర్తి అవుతుందని భరత్ సింహారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు..

# రాయికల్ గ్రామ భద్రతకు కొత్త అడుగు

# రూ. 2 లక్షలతో సీసీ కెమెరాల ఏర్పాటు

సీసీ కెమెరాలను ప్రారంభించిన షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ


గ్రామ భద్రత కోసం ముందడుగు వేసిన రాయికల్ శ్రీనివాస్

హైవే పక్కన ఉన్న రాయికల్‌లో భద్రతా చర్యలు బలోపేతం..

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** రాయికల్ గ్రామంలో ఇటీవల వరుసగా జరిగిన దొంగతనాల ఘటనలతో గ్రామ ప్రజల్లో భయాందోళన వాతావరణం నెలకొన్నది. ఈ పరిస్థితిని గమనించిన గ్రామానికి ఎల్లప్పుడూ అండగా నిలిచే గ్రామ నివాసి కాంగ్రెస్ యువ నాయకులు రాయికల్ శ్రీనివాస్, స్వయంగా రూ. 2,00,000 వ్యయంతో గ్రామమంతా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమం నేడు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షాద్‌నగర్ ఎసిపి లక్ష్మీనారాయణ, సిఐ విజయ్‌కుమార్ విచ్చేసి ప్రారంభోత్సవం



నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ హైవే పక్కన ఉన్న రాయికల్ గ్రామం ఎల్లప్పుడూ రద్దీగా ఉండడం వల్ల భద్రతా చర్యలు అత్యవసరం.సీసీ కెమెరాలు నేరాలను అరికట్టడంలో, నేరస్థులను గుర్తించడంలో కీలకపాత్ర పోషిస్తాయి అని పేర్కొన్నారు. గ్రామ ప్రజల తరపున, గ్రామ భద్రత కోసం విశేషంగా సహకరించిన రాయికల్ శ్రీనివాస్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆశన్న గౌడ్, మాజీ సర్పంచ్ దిద్దుల కృష్ణయ్య, మాజీ సర్పంచ్ పాండు నాయక్, మహిళా సంఘం నాయకురాలు యశోదమ్మ



మరియు వాళ్ళ బృందం,ఎర్రోళ్ల యాదయ్య , మహమ్మద్ సమద్,వార్డు మెంబర్ మెకానిక్ శంకరయ్య, ఒళ్ళు శేఖర్ రెడ్డి, కుమ్మరి జంగయ్య, దారమోని వెంకటయ్య, నూకల రామచంద్రయ్య, పాండు గౌడ్, బాసుపల్లి యాదయ్య, బ్యాగరి యాదగిరి, బ్యాగరి చిన్నయ్య, మాసగళ్ల చెన్నయ్య, బంగ్లకాడి శ్రీనివాస్, గడ్డపు కృష్ణయ్య, డీజే వేణు, బాలు, ప్రశాంత్, సందీప్, అభి, కారోబర్ యాదయ్య, పాషా, బాసుపల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు..

# మణికొండ వారసుడి ఔదార్యం..

వెంకటేశ్వర ఆలయానికి రూ. లక్ష రెండు వేల విరాళం..

మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు అందజేత..

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** కొందుర్గు మాజీ ఎంపీపీగా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతగా పేరుపొందిన మణికొండ రంగయ్య గౌడ్ కుమారులు హర్షవర్ధన్ గౌడ్, శశిధర్ గౌడ్ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం రూ. 1,02,000 విరాళంగా అందించారు. మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు ఈ మొత్తాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక సేవ, ఆలయాల అభివృద్ధి ప్రజలను క్రమమైన మార్గంలో నడిపిస్తాయని పేర్కొన్నారు. హర్షవర్ధన్ గౌడ్, శశిధర్ గౌడ్ మాట్లాడుతూ ఆలయం దినదినాభివృద్ధి చెందుతుందని, వెంకటేశ్వర స్వామి కృప ప్రతి ఒక్కరి పైన ఉండాలన్న సంకల్పంతో ఈ మొత్తాన్ని అందజేశామని వివరించారు..



## అరబిందో హైస్కూల్లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు





**సామాన్యుడి అస్త్రం ప్రతినిధి** కల్వకుర్తి నియోజకవర్గం (అమనగల్ ):అమనగల్ పట్టణ కేంద్రంలో అరబిందో హై స్కూల్ లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకల్లో విద్యార్థినీ విద్యార్థులు వెన్నదొంగ కృష్ణునిగా గోపికగా విషాదరణలో ఉపాధ్యాయులను మరియు తల్లిదండ్రులను అల్లరించారు. అదేవిధంగా పాఠశాల ఆవరణలో చిన్నారులతో ఉట్టి కొట్టి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జనగామ ఎమ్మెల్యే డా. పల్ల రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు

**జనగామ,ఆగస్టు 14 సామాన్యుడి అస్త్రం దిన పత్రిక** రేపు అనగా 15-08-2025 శుక్రవారం సమయం ఉదయం 8-30 గంటలకు తరిగొప్పుల హెడ్ క్వాటర్స్ లో భారతదేశ 79వ స్వతంత్ర దినోత్సవమును పురస్కరించుకొని జాతీయ జెండా పతాక ఆవిష్కరణ జరుపబడును కావున ఇట్టి పతాక ఆవిష్కరణ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ తరిగొప్పుల మండలం మాజీ జడ్పీటీసీ,మాజీ ఎంపీపీ,వైస్ ఎంపీపీ,మండలం సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు,గ్రామాల అధ్యక్షులు,తరిగొప్పుల మండల గ్రామ మాజీ సర్పంచులు,గ్రామ శాఖ అధ్యక్షులు,మాజీ ఎంపీటీసీలు ,గ్రామాల సోషల్ మీడియా ఇంచార్జులు,సింగిల్ విండో డైరెక్టర్లు,బిఆర్ఎస్ పార్టీ అన్ని అనుబంధ సంఘాలు,మండల సీనియర్ నాయకులు,ప్రజాప్రతినిధులు,ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా హాజరుకాగలరు

## 108 అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ

కమలపూర్ మండల 108 అంబులెన్స్ ని హనుమకొండ జిల్లా

అప్పయ్య ఆకస్మిక తనిఖీలు చేపట్టారు

**తేదీ14/8/25 సామాన్యుడి అస్త్రం** కమలాపూర్ మండలం బచ్చల శ్రీకాంత్ హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని 108 అంబులెన్స్ ని జిల్లా డిఎంహెచ్వో అప్పయ్య అధికారి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు సందర్భంగా అప్పయ్య మాట్లాడుతూ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని కాల్ వచ్చిన వెంటనే ఆలస్యం చేయకుండా బయలుదేరి సంఘటన స్థలానికి చేరుకొని ప్రాథమిక చికిత్స చేస్తూ మెరుగైన సేవలు అందించాలని అలాగే అంబులెన్స్ లోని అన్ని పరికరాలు సక్షన్ ఆపరేటర్, పల్స్ ఆక్సీ మీటర్, గ్లూకోమీటర్, మానిటర్ వర్కింగ్ కండిషన్ లో ఉండలని ఆక్సిజన్ నిల్వలు పూర్తి స్థాయిలో ఉండాలని సీజనల్ వ్యాధులు వర్షాల సీజన్ కావున ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లో అయిన అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా మేనేజర్ మంద శ్రీనివాస్, హెల్త్ సూపర్వైజర్ విప్లవ్ సిబ్బంది -బండ ఉపేందర్, పైలట్- చెలికే తిరుపతి పాల్గొన్నారు.





## (అర్హత ఉండి అన్నదాత సుఖీభవ రాని వారు ఈనెల 20 వ తేదీ లోపు రైతు సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలి)

(మండల వ్యవసాయ అధికారి షేక్ మహమ్మద్)




**(సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక: డిస్టిక్ స్టాఫ్ రిపోర్టర్ )** ప్రకాశం జిల్లా,కంభం మండలంలోని ఎల్ కోట, నడింపల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి పొలం పిలుస్తుంది కార్యక్రమం ఏర్పాటు చేసి రైతులకు పలు సూచనలు చేశారు అన్నదాత సుఖీభవ పథకానికి అన్ని అర్హతలు ఉండి ఇప్పటివరకు డబ్బులు పడని వారు ఈ నెల 20 వ తేది లోపు సమీప రైతు సేవ కేంద్రంలో ఆధార్ కార్డు, పొలం పాస్ బుక్ తదితర డాక్యుమెంట్లతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అలాగే ప్రస్తుతం సాగుచేసిన పంటలను పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు లక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

## (తర్లుపాడులో మహిళా గ్రూపులకు కూరగాయ విత్తనాల పంపిణీ)



**(సామాన్యుడి అస్త్రంతెలుగు దినపత్రిక:డిస్టిక్ స్టాఫ్ రిపోర్టర్)** ప్రకాశంజిల్లా,తర్లుపాడు మండలంలోని స్థానిక వెలుగు కార్యాలయంలో మహిళా సంఘాలకు కూరగాయ విత్తనాల ప్యాకెట్లు ఈరోజు కె. కిషోర్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ ప్యాకెట్‌లో 11 రకాల కూరగాయ విత్తనాలు ఉన్నాయని, వీటి మార్కెట్ ధర ?100 కంటే ఎక్కువైనా మహిళా గ్రూపులకు కేవలం ?65కే అందజేస్తున్నట్లు రమేష్ తెలిపారు. మహిళలు వీటిని పెరట్లో నాటుకుంటే తాజా కూరగాయలు లభించి ఆరోగ్యకరమైన జీవనానికి దోహదం అవుతుందని ఆయన చెప్పారు. కార్యక్రమంలో సీసీ సూరభయ్య సర్వేయర్, లు, మహిళా గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ మున్సిపల్ పీఠం ఈసారి ఎవరిదీ

**బీసీ నినాదం పనిచేస్తుందా? లేదా?**


**అన్ని పార్టీలు బీసీలకే ప్రాధాన్యత నిస్తాయా?**

**లేక బీసీ కార్డు మాత్రమే వాడుకుంటాయా ?**

**ముందుగా ఏ పార్టీ మున్సిపల్ పీఠం బీసీకే అని ప్రకటిస్తుంది..?**

**గతంలో రెండు సార్లు జనరల్ వచ్చినా 2014 - 2019లో బీసీ లకే ప్రాధాన్యత ఇచ్చిన రెండు ప్రధాన పార్టీలు!**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** రాష్ట్రంలో సాగుతున్న బీసీ మంత్రం మన షాద్ నగర్ మున్సిపాలిటీ పిఠకు కూడా పనిచేస్తుందా? అంటే అవును అనే చెప్పాలి. షాద్ నగర్ లో ఈ మధ్య కాలంలో బీసీ నినాదం, బీసీ సేనా మహిళా కార్యక్రమాలు విస్తృతంగా జరుగుతున్నాయి. షాద్ నగర్ మున్సిపాలిటీ ఏర్పడినప్పటి నుండి ఇక్కడ 2014 మొదటి సారి మున్సిపల్ ఛైర్మెన్ జనరల్ కు కేటాయించారు. కానీ మెజార్టీ బీసీ ఓటర్లను దృష్టిలో ఉంచుకొని అప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారం మెజార్టీ కౌన్సిలర్లు కాంగ్రెస్ గెలిచారు. అపుడు ఉన్న అదినాయకులు బీసీ వర్గంకు చెందిన వ్యక్తి అగ్గనూర్ విశ్వంకు కేటాయించారు. అలాగే 2019లో జనరల్ కేటాయిస్తే అపుడు కూడా టీఆర్ఎస్ బీసీ నాయకుడు నరేందర్ కే పట్టం కట్టారు. ఇలా రెండు పార్టీలు కూడా జనరల్ కు కేటాయించిన సిటును బీసీలకు పట్టం కట్టారు. ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన నడుస్తుంది మరి కొత్తగా 42% బీసీలకు రిజర్వేషన్ అని జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఒక దశలో అసెంబ్లీ సాక్షిగా బిల్లు కూడా ప్రవేశ పెట్టారు. ఢిల్లీలో ధర్నాలు కూడా చేస్తున్నారు. ఇది ఎంత వరకు సాధ్య సాధ్యలు అనేది వేచి చూడాలి. గతంలో బిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ అదినాయకులు ఇద్దరు మున్సిపాలిటీ ఎలక్షన్ కు ముందే ఒక క్లారిటీ ఇచ్చేసారు. ఏది వచ్చిన బీసీలకే ఇస్తానని మాట నిలబెట్టుకున్నారు. మరి రాష్ట్రంలో ఇప్పుడు బీసీ నినాదం జోరుగా నడుస్తుంది. మరి షాద్ నగర్ మున్సిపాలిటీలో అటు అధికార పక్షం మార్కెట్ ఛైర్మెన్ పదవి జనరల్ కేటాయించారు. మరియు మున్సిపాలిటీ పీఠం ఎవరికో అని బీసీలు మరోసారి ఆశగా ఎదురు చుస్తునారు. షాద్ నగర్ లో అధికార పక్షం, ప్రతి పక్షం కూడా ఎంతో మంది బీసీ నాయకులు పార్టీ విధేయతగా మరి పార్టీ కోసం అహర్నిశలు పార్టీ వెన్నంటే ఉన్నారు. అధికార పార్టీ అధికారంలో లేనప్పటి నుండి నేటి వరకు పార్టీని నమ్ముకొని మున్సిపాలిటీ తమ భవితవ్యం ఏంటో అని ఎదురు చుస్తునారు. అధికారం కోల్పోయిన ప్రతి




పక్షం అయినా పార్టీలో కూడా ఎంతో మంది బీసీ నాయకులు ఎదురు చుస్తునారు. జనరల్ కు కేటాయిస్తే మరి ఎంతో మంది బీసీ నాయకులు మొదటి నుండి పార్టీని నమ్ముకొని పనిచేసే నాయకుల పరిస్థితి ఎంటి? ఇది ఇలా ఉంటే మొదటి నుండి పార్టీకి కట్టుబడి విధేయత పనిచేస్తదా లేదా అని వేచి చూడాలి. ఒకవేళ మున్సిపాలిటీలో ఎ రిజర్వేషన్ కేటాయించినా బీసీ లకు మున్సిపల్ పీఠం అని చెప్పె, అనవాయితీ ఈసారి కూడా ఉంటదా? ఉండదా? బీసీల మీద ఎవరికీ ఎంత ప్రేమ అనేది ఈ మున్సిపాలిటీ పీఠం పై కూర్చునే వారి పైన ఆధారపడీ ఉంటది. బీసీల మీద ప్రేమ ఒక పేపర్లలో లేదా టివి ఛానల్లకే పరిమితమా లేదా ఆచారణలో పెడతారా వేచి చూద్దాం..

# డంపింగ్ యార్డ్ సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం

**మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్, కాంగ్రెస్ నేతలు.**

**డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన కాంగ్రెస్ నేతలు మున్సిపల్ కమిషనర్**

**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని సోలిపూర్ గ్రామ ప్రజలకు త్వరలో ఒక శుభవార్త అందనుందని, గ్రామ శివారులోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు సమీపంలో ఉన్న డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని కాంగ్రెస్ పార్టీ నేతలు అన్నారు. గురువారం మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్, పలువురు కాంగ్రెస్ నేతలు మున్సిపల్ కమిషనర్ సునీతతో కలిసి డంపింగ్ యార్డ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఎమ్మెల్యే సంపూర్ణ సహకారంతో ఈ సమస్యను పరిష్కరించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారని వారు పేర్కొన్నారు. ?ఈ డంపింగ్ యార్డ్ కారణంగా గ్రామంలో పర్యావరణ సమస్యలు, దుర్వాసన వంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు చాలా కాలంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, ముఖ్యంగా సమీపంలో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో నివసించాలంటే ప్రజలు



తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొందని, ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ చొరవ తీసుకుని ఈ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని వారు తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ తో నాయకులు ఈ సమస్య పరిష్కారం కోసం అనుసరించాల్సిన కార్యాచరణ ప్రణాళికపై చర్చించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మార్గదర్శనంలో త్వరలోనే డంపింగ్ యార్డ్‌ను తరలించి, సోలిపూర్ గ్రామ ప్రజలకు ఊరట కల్పిస్తామని కాంగ్రెస్ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న పరిస్థితులపై వారు ఆరా తీశారు. ఈ పరిశీలనలో సీనియర్ నాయకులు రఘు నాయక్, అగ్గనూర్ బస్వం, చెంది తిరుపతి రెడ్డి, మహమ్మద్ ఇబ్రహీం, సర్వర్ పాషా, గోపాల్ నాయక్, అనిల్, జంగారి రవి, ఇస్తాక్ తదితరులు పాల్గొన్నారు.? ఎమ్మెల్యే చొరవ పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు...

# బొగ్గు పరిశ్రమ,సింగరేణి పరిశ్రమ పరిరక్షణ, కార్మిక హక్కుల సంరక్షణ కోసం ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయాలి,





**- కొత్త కాపు లక్ష్మారెడ్డి బిఎంఎస్ జాతీయ నాయకులు,బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్.**

**సామాన్యుడి అస్త్రం న్యూస్ గోదావరిఖని ఆగష్టు 14** సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ రామగుండం ఏరియా. యాదగిరి సత్తయ్య అధ్యక్షులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా కొత్త కాపు లక్ష్మారెడ్డి పాల్గొని మాట్లాడుతు భారతదేశంలో 24 గంటలు కరెంటు సరఫరా చేయడంలో సింగరేణి కార్మికులు శ్రమిస్తున్నారని సింగరేణి కార్మికుల కృషి ఉందని బొగ్గు పరిశ్రమలను చిన్నచూపు చూస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని మార్చుకోవాలని డిమాండ్ చేసినారు, బొగ్గు పరిశ్రమలను రక్షించుకొనుటకు దేశవ్యాప్త దీర్ఘకాలికమైన ఆందోళన కార్యక్రమాలు జులై 23 నుండి సెప్టెంబర్ 17 వరకు నిర్వహిస్తామని సింగరేణి కార్మికులు ఆందోళన కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చినారు. భారతదేశ బొగ్గు పరిశ్రమలలో సభ్యత్వ వెరిఫికేషన్ ద్వారా యూనియన్లకు ప్రాధాన్యత కల్పిస్తున్న కోల్ ఇండియా యాజమాన్యం అదే పద్ధతిని సింగరేణిలో కొనసాగించుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు. సింగరేణి సంస్థలో బొగ్గు ఉత్పత్తి శాశ్వత కార్మికుల ద్వారా జాతీయ సంపదను తీయుటకు చర్యలు తీసుకోవాలని ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికుల ద్వారా 70% ఉత్పత్తి జరుగుతుందని పర్మనెంట్ కార్మికుల ద్వారా ఎక్కువ శాతంలో ఉత్పత్తి జరిగే విధంగా చూడాలని డిమాండ్ చేసినారు. కోల్ ఇండియా మాదిరిగా అలవెన్స్ లపై ఆదాయ పన్ను రియంబర్స్ మెంటు సింగరేణి యాజమాన్యం చెల్లించుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి సింగరేణి సంస్థకు రావలసిన విద్యుత్ బొగ్గు బకాయిలు రూ.39,669 కోట్లు సింగరేణి సంస్థకు చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు. సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ కార్యక్రమాలకు ఆకర్షితులైన రామగుండం ఏరియా కార్మికులకు కండువాళ్ళతో కొత్త కాపు లక్ష్మారెడ్డి గారు ఆహ్వానం పలికినారు. 1. భూక్య భాస్కర్ నాయక్, జనరల్ అసిస్టెంట్. 2. భూక్య రవి నాయక్, జనరల్ అసిస్టెంట్. 3. భూక్య దినేష్ నాయక్, జనరల్ అసిస్టెంట్. 4. భూక్య సురేష్ నాయక్, జనరల్ అసిస్టెంట్. కార్యక్రమంలో పాల్గొన్న యతిపతి సారంగపాణి ప్రధాన కార్యదర్శి, పులి రాజారెడ్డి, ( ఎ బీ కె ఎం స్) (బీ ఎం ఎస్,) నాయకులు మంద రమాకాంత్ పెన్షనర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి, కర్రావుల మహేష్ ఏరియా ఉపాధ్యక్షులు, సాయవేణి సతీష్ ఏరియా కార్యదర్శి, పొన్నమనేని వేణుగోపాలరావు, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి, మాదాసి రవీందర్ కేంద్ర కార్యదర్శి ఆకుల హరిణ్ సెంట్రల్ ట్రెజరర్,పిట్ కార్యదర్శులు పల్లె శ్రీనివాస్, తాట్ల లక్ష్మయ్య, తుమ్మ గట్టయ్య, పోతరాజు భాస్కర్, మేడ రామ్మూర్తి, సంగాని సాంబయ్య, ఎల్లావుల కోటయ్య, బోడకుంట రాజేశం, తిరుపతి,నీలం శ్రీనివాస్, పోరండ్ల వెంకటేశం సల్వాజ్ మనోహర్ దొంతుల కుమారస్వామి, పోతరవేణి విజయ్ కుమార్, ఆకుల కోటేశ్వరరావు, ఆరేపల్లి వెంకట్రాజం, కుమ్మరి నాగేష్ తదితరులు పాల్గొన్నారు. కర్రావుల మహేష్ ఏరియా ఉపాధ్యక్షులు, సాయవేణి సతీష్ ఏరియా కార్యదర్శి, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ రామగుండం ఏరియా.

## కళ్ల ముందే కుప్పకూలిన భవనం

**హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. కుండపోత వానతో అధిక వర్షపాతాలు నమోదు అవుతున్నాయి. ఇటు హైదరాబాద్ మహానగరం వ్యాప్తంగా వర్షాలు దంచికొడుతున్నాయి. వరుణాగ్రహానికి రోడ్లు, లోతట్టు కాలనీలు చెరువులు, నదులను తలపిస్తున్నాయి. పలు ప్రాంతాల్లో డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. ఎక్కడ ఏ మ్యాన్ హోల్ ఉందో తెలియని పరిస్థితి. నాలాలు కూడా విపరీతంగా ఉప్పొంగి ప్రవహిస్తాయి. భారీ వర్షానికి మూసీ నదికి వరద పోటెత్తింది. లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. ఈ పరిస్థితుల్లో ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని అధికారులు పదేపదే హెచ్చరిస్తున్నారు.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి బేగంబజార్‌లో పురాతన బిల్డింగ్ కుప్పకూలిపోయింది. ఈ ఘటన సమయంలో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. శిథిలావస్థకు చేరుకున్న భవనానన్ని కూల్చేయాలని జీహెచ్ఎంసీ అధికారులు గతంలోనే నోటీసులు ఇచ్చారు. అయినప్పటికీ భవన యజమాని పట్టించుకోలేదని అధికారులు తెలిపారు. కాగా, బేగంబజార్ ప్రాంతంలో ఇలాంటి పురాతన బిల్డింగ్స్‌లోనే వ్యాపారులు షాప్స్ కొనసాగిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతం కావడంతో.. కూలిపోయే స్థితిలో ఉన్న భవనాలను కూల్చేయాలని డిమాండ్ చేస్తున్నారు. 101అత్యంత ప్రమాదకరస్థితిలో సింగూరు డ్యామ్

## (చీమకుర్తిలో దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డి జయంతి వేడుకలు)







**(సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక డిస్టిక్ స్టాఫ్ రిపోర్టర్ )** ప్రకాశం జిల్లా, చీమకుర్తి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డి జయంతి సందర్భంగా ఘనంగా నివాళి అర్పించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం సూర్య గ్రానైట్స్ సిబ్బందికి దుస్తులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే ప్రకాశం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, మాజీ మంత్రి నాగార్జున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, బూచేపల్లి అభిమానులు పాల్గొన్నారు.

## దిందా రైతుల అరెస్టు రాజకీయ దుమారం

**అదిలాబాద్ :** పోడు భూముల వివాదం గురించి ముఖ్యమంత్రికి వివరించేందుకు హైదరాబాద్ వస్తున్న కుమ్రమ్ భీమ్ ఆసిఫాబాద్‌లోని దిందా రైతుల అరెస్టు రాజకీయ దుమారం రేపుతోంది. రైతుల అరెస్టును బీఆర్ఎస్ ఖండించింది. ఆ పార్టీ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోలీసు వాహనాన్ని అడ్డుకున్నారు. జోక్యంచేసుకున్న పోలీసులు ఆయన్ని కూడా అరెస్టు చేశారు. ఈ అరెస్టులతో బీఆర్ఎస్ నాయకులు భగ్గుమంటున్నారు. శాంతియుతంగా చింతలమానేపల్లి మండలంలోని దిందా నుంచి పాదయాత్రగా వస్తున్న రైతులను అరెస్టు చేయడాన్ని తప్పుపట్టారు బీఆర్ఎస్‌నేతలు. 40 మంది రైతులను రేవంత్ రెడ్డి కలిస్తే తప్పేంటని ప్రశ్నిస్తున్నారు. ఇలా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ రైతులను తరలిస్తున్న బస్‌ను ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఆయనకు బీఆర్ఎశ్ పార్టీ శ్రేణులు అండగా నిలబడ్డారు. కాగజ్నగర్ కోసిని గ్రామం ప్రాణహిత భవన్ వద్ద బస్సును అడ్డుకున్నారు.ఒక్కసారిగా ఆర్ఎస్ప్రవీణ్ కుమార్ అనుచరులతో వచ్చి బస్‌ను అడ్డుకోవడంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. బీఆర్ఎస్ నాయకులపై పోలీసులు దౌర్జన్యానికి దిగారని నేతలు ఆరోపిస్తున్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని అంటున్నారు. అరెస్టులకు భయపడేది లేదని వెనక్కి తగ్గబోమని స్పష్టం చేశారు. అరెస్టుకు ముందు మాట్లాడిన ఆర్ఎస్ ప్రవీణకుమార్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. పోడు భూములకు పట్టాలిచ్చి,అటవీ అధికారుల దౌర్జన్యాల నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ ముఖ్యమంత్రిని కలవడానికి వస్తుంటే ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. పోడు రైతులను అరెస్ట్ చేయడం పిరికిచర్య అని అభిప్రాయపడ్డారు. రైతులను అక్రమంగా అరెస్ట్ చేసి మూడు బస్సుల్లో రైతులను తిరిగి ఆసిఫాబాద్ జిల్లాకు తరలించడం దారుణమైన చర్యగా పేర్కొన్నారు. "రైతులు తమ బాధలు చెప్పుకోవడానికి వస్తే అరెస్ట్ చేయడమేంటి. ముఖ్యమంత్రి బాధలు వినాల్సింది పోయి, న్యాయం చేయకుండా అరెస్టు చేయడం దారుణం. రైతు డిక్లరేషన్ పేరు చెప్పి రైతులకు బేడీలు వేసి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుంది. లగచర్లలో,గద్వాలలో రైతులకు బేడీలు వేసిన ప్రభుత్వం నేడు దిందా రైతులను అరెస్ట్ చేసింది." అని మండిపడ్డారు. కేసిఆర్ పాలనలో రైతులు స్వర్ణయుగం చూసారని,రేవంత్ రెడ్డి వచ్చాక రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారని ప్రవీణ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కాంగ్రెస్ పాలనలో 550 మంది రైతులు మరణించారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి మానవత్వం ఉన్న ముఖ్యమంత్రి అయితే రైతులను కలిసి మాట్లాడి వారి సమస్యలకు పరిష్కారం చూపేవారన్నారు. వరంగల్ డిక్లరేషన్‌లో రైతుల గురించి మాట్లాడిన రాహుల్ గాంధీ, రాజ్యాంగం పట్టుకొని జీవించే హక్కు ఆర్టికల్ 21 గురించి మాట్లాడుతున్నారని, కానీ తెలంగాణలో రైతులు తమ బాధలు చెప్పుకుందామంటే అరెస్ట్ చేస్తున్నారని వాపోయారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా రైతులు ఎలాంటి నిరసన,ధర్నాలు చేయలేదని శాంతియు తంగా సమస్యల కోసం పాదయాత్ర చేస్తే అరెస్ట్ చేయడం దారుణమన్నారు ప్రవీణ్. వారి ఓట్లతో గెలిచిన బిజెపి ఎమ్మెల్యే మాట్లాడడంలేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం దృష్టికి,కేంద్ర అటవీ శాఖ మంత్రికి ఈ విషయాన్ని ఎందుకు చేరవేయడం లేదని, ఎందుకు న్యాయం చేయడంలేదని నిలదీశారు. వెంటనే ప్రభుత్వం రైతులను విడుదల చేయాలని,వారికి పోడు భూములపై హక్కులు కల్పించి న్యాయం చేయాలన్నారు.

## మొన్న జూరాల, నిన్న మంజీరా..
## నేడు సింగూరు డ్యామ్‌కు మోగిన డేంజర్ బెల్స్

హైదరాబాద్ : సింగూరు డ్యామ్ అత్యంత ప్రమాదకరస్థితిలో ఉన్నదని, దీనిపై తక్షణం స్పందించి రక్షణ చర్యలు చేపట్టాలని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) హెచ్చరించిన నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. మొన్న జూరాల ప్రాజెక్టుకు ప్రమాదఘంటికలు.. నిన్న మంజీరా బ్యారేజీకి పొంచి ఉన్న ముప్పు.. నేడు సింగూరు డ్యామ్‌కు డేంజర్ బెల్స్ మోగాయని కేటీఆర్ పేర్కొన్నారు.ఇతర ప్రాజెక్టులకు రిపేర్లు వస్తే తప్పులేదనట్టు ఫోజులు కొట్టే కాంగ్రెస్, బీజేపీ నేతలు.. కాళేశ్వరంపై మాత్రం బురదజల్లడం.. వాళ్ల దిగజారుడుతనానికి నిదర్శనం అని మండిపడ్డారు. ప్రాజెక్టులు కట్టాక రిపేర్లు వస్తుంటాయనే విషయాన్ని మభ్యపెట్టి కేవలం మేడిగడ్డ బ్యారేజీలోని రెండు పిల్లర్లను బూచిగా చూపించి కమిషన్ల పేరిట కక్షగట్టడం అత్యంత దుర్మార్గం అని ధ్వజమెత్తారు. జూరాల ప్రాజెక్టులోని 9వ నంబర్ గేట్ రోప్ తెగిపోవడంతోపాటు బలహీనంగా ఉన్న ఇతర గేట్ల రోప్ లను అలాగే గాలికొదిలేస్తే ప్రాజెక్టు నిలుస్తుందా ? హైదరాబాద్ జంటనగరాలకు మంచినీరు అందించే మంజీరా బ్యారేజీకి ప్రమాదం పొంచి ఉందని స్టేట్ డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ నిపుణుల బృందం చేసిన హెచ్చరికపై సోయిలేకపోతే మంజీరాకు మనుగడ ఉంటుందా ? ఇవాళ సింగూరు డ్యామ్‌కు కూడా డేంజర్ బెల్స్ మోగుతున్నాయని అదే ఔఆాం హెచ్చరికను కూడా అలాగే పెడచెవిన పెట్టి ప్రాజెక్టు భవితవ్యాన్ని ప్రశ్నార్థకం చేస్తారా ? అని కేటీఆర్ ప్రశ్నించారు.జూరాలకు, మంజీరాకు, సింగూరుకు ఒక న్యాయం.. మేడిగడ్డ బ్యారేజీకి మాత్రం మరో న్యాయం అంటే నాలుగు కోట్ల ప్రజలు ఊరుకోరు. అన్ని ప్రాజెక్టులకు యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు చేయాల్సిందే. ప్రజలు సాగు, తాగునీటి గోస తీర్చే ఏ ప్రాజెక్టునైనా కంటికి రెప్పలా కాపాడాల్సిందే..!! అని కేటీఆర్ పేర్కొన్నారు.

## శాంతియుత వాతావరణంలో
## గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి



# కూలీ వచ్చేది ఆ ఓటీటీలోనే.. ఎన్ని కోట్లకు దక్కించుకున్నారంటే?

రజనీకాంత్ హీరోగా నటించిన కూలీ సినిమాకు భారీగా ప్రమోషన్లు చేశారు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో నాగార్జున తొలిసారి విలన్‌గా నటించడం.. ఆమిర్ ఖాన్, ఉపేంద్ర, సత్యరాజ్, సౌబిన్ షాహిర్ కీలక పాత్రలు పోషించడంతో ఈ మల్టీస్టారర్ మూవీ బాక్సాఫీస్‌ను షేక్ చేస్తుందని అంతా ఊహించారు. కానీ అందరి అంచనాలు తలకిందులయ్యాయి. ఆగస్టు 14న విడుదలైన ఈ చిత్రానికి మిక్స్‌డ్ టాక్ వస్తోంది.

ఓటీటీ వివరాలు

ఇకపోతే ఈ సినిమా డిజటల్ రైట్స్‌ను ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియో దక్కించుకుంది. దాదాపు రూ.120 కోట్లకు ఈ హక్కుల్ని సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది. థియేటర్లో రిలీజైన ఎనిమిది వారాల తర్వాతే కూలీ ఓటీటీలోకి రానుంది. అయితే సినిమా డిజాస్టర్ టాక్ తెచ్చుకుందంటే మాత్రం ఇంకా ముందే ఓటీటీలోకి వచ్చినా ఆశ్చర్యపోనవసరం లేదు.

# ప్రశాంత్ వర్మ క్రేజీ ప్లాన్.. ఈ అమ్మడితో సూపర్ ఉమెన్ సినిమా



ప్రశాంత్ వర్మ.. ఈ టాలెంటెడ్ డైరెక్టర్ పేరు ఇప్పుడు టాలీవుడ్ లో ఎక్కువగా వినిపిస్తుంది. ఈ యంగ్ డైరెక్టర్ తెరకెక్కించే సినిమాలకు మంచి క్రేజ్ ఉంది. అ అనే సినిమాతో దర్శకుడిగా పరిచయం అయ్యాడు ప్రశాంత్ వర్మ. డిఫరెంట్ కంటెంట్ తో సినిమాలు తెరకెక్కిస్తూ హిట్స్ అందుకుంటున్నాడు ఈ కుర్రదర్శకుడు. అ సినిమా తర్వాత రాజశేఖర్ హీరోగా కల్కి అనే సినిమా తెరకెక్కించాడు. కానీ ఈ సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. అలాగే 2021లో వచ్చిన జాంబీ రెడ్డి సినిమాతో హిట్ అందుకున్నాడు. ఈ సినిమాతో చైల్డ్ ఆర్టిస్ట్ గా రాణించిన తేజ హీరోగా మారి ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఇక తమన్నా ప్రధాన పాత్రలో దట్ ఈజ్ మహాలక్ష్మీ అనే సినిమా చేశాడు. కానీ ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాలేదు.

ఇక ఈ ఏడాది హనుమాన్ సినిమాతో సంచలన విజయాన్ని అందుకున్నాడు. చిన్న సినిమాగా ఎలాంటి అంచనాలను లేకుండా వచ్చిన హనుమాన్ సినిమా ఏకంగా మూడు వందల కోట్లకు పైగా వసూల్ చేసి నయా రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ సినిమాతో తేజ సజ్జ కూడా మంచి క్రేజ్ తెచ్చుకున్నాడు. హనుమంతుడి నేపథ్యంలో ఈ సినిమాను తెరకెక్కించాడు ప్రశాంత్ వర్మ. ఇక ఇప్పుడు జై హనుమాన్ అనే సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. జై హనుమాన్ సినిమాతో హనుమంతుడి పాత్రలో కన్నడ స్టార్ హీరో రిషబ్ శెట్టి నటిస్తున్నాడు. ఇటీవలే ఆయనకు సంబందించిన పోస్టర్ ను విడుదల చేశారు. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ పేరుతో మరికొన్ని సినిమాలను కూడా తెరకెక్కించనున్నాడు ఈ యంగ్ డైరెక్టర్. కాగా వాటిలో ఓ సూపర్ ఉమెన్ సినిమా కూడా ఉండనుంది. ఆ సినిమాలో హీరోయిన్ గా ఓ హాట్ బ్యూటీ నటిస్తుంది. ఆమె పేరు జ్ఞానేశ్వరి . ఈ అమ్మడు మిస్టర్ అండ్ మిస్, ఏమి సేతుర లింగ, మంత్ ఆఫ్ మధు సినిమాల్లో నటించింది. ఇక ఇప్పుడు ఈ అమ్మడిని ప్రధాన పాత్రలో పెట్టి ప్రశాంత్ వర్మ ఓ సూపర్ ఉమెన్ సినిమా చేస్తున్నాడు. గతంలో ఓ ఇంటర్వ్యూలో ఆమె ఈ విషయాన్నీ తెలిపింది. ఇక సోషల్ మీడియాలో ఈ బ్యూటీ చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఈ హాట్ బ్యూటీ ఫోటోలకుకుర్రకారు ఫిదా అవుతున్నారు.

# కిక్కిచ్చిన ఇస్మార్ట్ బ్యూటీ డ్యాన్స్‌తోను ఇరగదీసిందిగా!



తెలుగు ఇండస్ట్రీలో తనదైన అందం, అభినయంతో గుర్తింపు తెచ్చుకున్న నభా నటేష్ ప్రస్తుతం మళ్లీ హీరోయిన్‌గా బిజీ అవ్వాలని గట్టిగా ప్రయత్నాలు చేస్తోంది. 2018లో సుధీర్ బాబు సరసన నటించిన ‘నన్ను దోచుకుందువటే’ సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన నభా, ఆ సినిమాతో ఆశించినంత గుర్తింపు పొందలేకపోయినా ‘ఇస్మార్ట్ శంకర్’ ద్వారా తెలుగులో స్టార్‌డమ్ దక్కించుకుంది. పూరి జగన్నాథ్ తెరకెక్కించిన ఈ మాస్ ఎంటర్టైనర్‌లో నభా గ్లామర్ షోతో పాటు నటనలోనూ మెరిసింది. ఆ తర్వాత ‘డిస్కో రాజా’, ‘అదుగో’, ‘సోలో బ్రతుకే సో బెటర్’, ‘అల్లుడు అదుర్స్’, ‘మ్యాస్ట్రో’ వంటి సినిమాల్లో నటించినా%ె% అవి బాక్సాఫీస్ వద్ద పెద్దగా ఆకట్టుకోలేకపోయాయి. ఈ సమయంలోనే ఈ అమ్మడు రోడ్డు ప్రమాదానికి గురవ్వడంతో సినిమాలకు బ్రేక్ చెప్పాల్సి వచ్చింది. అయితే ఇప్పుడామె పూర్తిగా కోలుకొని మళ్లీ కెరీర్‌ను గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తోంది. ఇప్పుడు నిఖిల్‌తో కలిసి ఓ సినిమాలో నటిస్తోంది. కానీ ప్రస్తుతం ఆ సినిమా తప్ప నభా చేతిలో కొత్త ప్రాజెక్ట్ లేదు. ఇటీవల నభా తన యాక్సిడెంట్, ఫిట్‌నెస్ జర్నీ గురించి ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు షేర్ చేసుకుంది. “యాక్సిడెంట్ తర్వాత వర్కౌట్స్ చేయడం నా జీవితంలో ఒక భాగంగా మారిపోయింది. ఆ సమయంలోనే నా శరీరంపై మరింత అవగాహన పెరిగింది. మొబిలిటీ ఎక్సర్సైజ్‌లు, స్విమ్మింగ్, డ్యాన్సింగ్‌లో చాలా ఎంజాయ్ చేస్తున్నాను. యాక్సిడెంట్‌కి ముందు హీరోయిన్‌ని కాబట్టి ఏదోలా వర్కౌట్స్ చేసేదాన్ని. కానీ ఇప్పుడు ఆరోగ్యం, ఫిట్‌నెస్ పట్ల నా ఆలోచన పూర్తిగా మారిపోయింది” అని తెలిపింది.

ఇప్పటికే సోషల్ మీడియాలో తన గ్లామర్ ఫొటోషూట్‌లతో రచ్చ చేస్తున్న నభా, మళ్లీ దర్శక నిర్మాతల దృష్టిలో పడేందుకు తీవ్రంగా కష్టపడుతోందనే చెప్పాలి. తాజాగా నభా నటేష్ తన ఇన్‌స్టాలో ఓ వీడియో షేర్ చేసింది. ఇందులో బ్లాక్ డ్రెస్ ధరించి కేక పెట్టించే విధంగా కనిపించి అలరించింది. మళ్లీ ఈ వీడియోని రీ పోస్ట్ చేశాను.. ఎందుకంటే ఈ రోజు కూలీ డే అంటూ కామెంట్ పెట్టింది. వీడియోలో నభా తన లుక్‌తోనే కాకుండా డ్యాన్స్‌తోను మైమరిపించింది అని చెప్పాలి.



# ‘సితారే జమీన్ పర్’ మూవీ ఆఫర్.. రెండు రోజులు మాత్రమే

బాలీవుడ్ నటుడు ఆమిర్ ఖాన్ నటించిన ‘సితారే జమీన్ పర్’ చిత్రం ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతుంది. యూట్యూబ్‌లో రన్ అవుతున్న ఈ సినిమాను చూడాలంటూ రూ. 100 చెల్లించాల్సి ఉంది. పే-పర్-వ్యూ మోడల్‌లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ చిత్రం రెంట్ తాజాగా తగ్గించారు. థియేటర్‌లో ప్రదర్శన అనంతరం నేరుగా యూట్యూబ్‌లోనే ఈ మూవీని ఆయన విడుదల చేశారు. హిందీతో పాటు తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం వంటి భాషల్లో ఈ చిత్రం అందుబాటులో ఉంది. ఇండిపెండెన్స్ డే కానుకగా సితారే జమీన్ పర్ సినిమాను కేవలం రూ. 50లకే చూడొచ్చని నిర్మాణ సంస్థ పేర్కొంది. ఈ చిత్రాన్ని చూడాలని ఆసక్తి ఉంటే యూట్యూబ్‌లో కేవలం రూ. 50 చెల్లిస్తే సరిపోతుంది. అయితే, ఈ ఆఫర్ కేవలం ఆగష్టు 15 నుంచి 17 వరకు మాత్రమే ఉంటుంది. ఇదే విషయాన్ని చెబుతూ ఆమిర్ ఖాన్ ఒక వీడియో విడుదల చేశారు. ఆర్.ఎస్. ప్రసన్న దర్శకత్వం వహించిన ఈ స్పోర్ట్స్ కామెడీ డ్రామా మూవీ జూన్ 20న థియేటర్లలో విడుదలై మంచి విజయం సాధించింది. ఈ చిత్రం గురించి మహేశ్‌బాబు ప్రశంసలు కురిపించారు. సితారే జమీన్ పర్ అందరి మనసులు దోచుకుంటోందని ఆయన అన్నారు. ఈ మూవీ మిమ్మల్ని నవ్విస్తుంది, ఏడిపిస్తుంది. అలాగే చప్పట్లు కొట్టేలా చేస్తుందని చెప్పారు. ఈ సినిమా చూశాక కచ్చితంగా చిరునవ్వుతో బయటకు వస్తారని ఆయన అన్నారు. సితారే జమీన్ పర్ మూవీలో ఆమిర్ ఖాన్, జెనీలియా జంటగా నటించారు. ఆర్‌ఎస్ ప్రసన్న దర్శకత్వం వహించగా ఆమిర్‌ఖాన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఆమిర్‌ఖాన్, అపర్ణ పురోహిత్ నిర్మించారు. ఈ చిత్రంలో ఆరోష్ దత్తా, గోపీకృష్ణ వర్మ, సంవిత్ దేశాయ్, వేదాంత్ శర్మ, ఆయుష్ భన్సాలీ, ఆశిష్ పెండ్సే, రిషి షహానీ, రిషబ్‌జైన్ , నమన్ మిశ్రా, సిమ్రాన్ మంగేష్కర్ వంటి వారు కీలకపాత్రల్లో నటించారు.

# ఒంటరి వృద్ధులకు పోలీస్ భరోసా

-మొదటిపేజీ తరువాయి

పెరుగుతోంది. ఈ వృద్ధులు శారీరకంగా, మానసికంగా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వారి నిస్సహాయతను ఆసరాగా తీసుకుని నేరగాళ్లు వారిపై నేరాలకు పాల్పడుతున్నారు. వృద్ధులు ఒంటరిగా నివసించినప్పుడు వారి జీవితం అనేక సమస్యలతో నిండి ఉంటుంది. అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే సహాయం లభించకపోవడం, ఇంట్లో దొంగతనాలు, చైన్ స్నాచింగ్ వంటి నేరాలకు గురవడం, మానసిక ఒత్తిడి, ఒంటరితనం వంటివి వారిని పీడిస్తాయి. ఈ పరిస్థితులను గుర్తించి, ఒంటరిగా ఉండే వృద్ధుల భద్రతను పెంపొందించడానికి, వారి సంక్షేమానికి తోడ్పడటానికి పోలీస్ కమిషనరేట్ ప్రారంభించబోతున్న కొత్త కార్యక్రమం ఈ సమస్యలన్నింటికీ ఒక సమగ్ర పరిష్కారాన్ని అందించే దిశగా అడుగులు వేస్తుంది. ఒంటరిగా నివసిస్తున్న వృద్ధుల సంక్షేమం కోసం, వారిపై నేరాలను నియంత్రించడానికి రాచకొండ పోలీసులు సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నారు. సీనియర్ సిటిజన్ కేర్ అండ్ కన్సర్న్ డెస్క్ పేరుతో దీన్ని ఏర్పాటు చేస్తున్నారు. కమిషనరేట్ పరిధిలోని ప్రతి పోలీస్ స్టేషన్‌లో కుటుంబ సభ్యులకు దూరంగా ఉన్న ఒంటరి, దంపతులైన వృద్ధులను గుర్తించి స్థానిక సెక్టార్ ఎస్సైలు వారిని తరచుగా కలిసి వారి సమస్యలను అర్థం చేసుకోవడానికి దీన్ని రూపొందించారు. భూములు, ఆస్తులు, డబ్బు కోసం ఒంటరిగా ఉండే వృద్ధులపై పెరుగుతున్న నేరాల నేపథ్యంలో రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు ఆగస్టు



15 నుంచి కార్యక్రమాన్ని ప్రారంభించాలని నిర్ణయించారు.

**ఇలా గుర్తిస్తారు :**

రాచకొండ కమిషనరేట్ పరిధిలో ప్రస్తుతం 47 పోలీస్‌స్టేషన్లు ఉన్నాయి. ఈ స్టేషన్? పరిధిలో వయసుమీరిన, పిల్లలు విదేశాల్లో ఉన్న, 70 ఏళ్లు దాటి ఒంటరిగా ఉండే వృద్ధులను గుర్తిస్తారు.

వృద్ధులు నివసించే ప్రాంతాల చిరునామాలను పోలీస్ స్టేషన్ ద్వారా సేకరించి ఒక రికార్డును నిర్వహిస్తారు.

స్థానిక సెక్టార్ ఎస్సైలు, పెట్రోలింగ్ సిబ్బంది ఆయా ప్రాంతాలకు గస్తీ కోసం వెళ్లినప్పుడు వీరిని కచ్చితంగా కలవాల్సి ఉంటుంది.

ఒక్కో పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రస్తుతం 5 నుంచి 10 మంది వరకూ మొత్తం 550 మందిని గుర్తించారు.

వివిధ సందర్భాల్లో సమస్యలపై పోలీసులను సంప్రదించిన వారిని ఇందులో చేర్చారు.

నేరేడ్‌మెట్‌లోని కమిషనరేట్ కార్యాలయంలో సీనియర్ సిటిజన్ కేర్ అండ్ కన్సర్న్ డెస్క్ ద్వారా పోలీస్‌స్టేషన్లవారీగా తీసుకుంటున్న చర్యల్ని పర్యవేక్షిస్తుంటారు.

ఎందుకోసమంటే? :

ఇటీవల ఒంటరిగా ఉండే వృద్ధులపై నేరాల సంఖ్య పెరుగుతోంది. కొన్నిసార్లు దొంగల చేతుల్లో హతమవుతున్నారు.

అనారోగ్య సమస్యలతో మరణించినా పట్టించుకునే వారు లేక రోజుల తర్వాత వెలుగులోకి వస్తున్నాయి.

అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని గమనించి కొంతమంది సాయం చేస్తున్నట్లు నటిస్తూ ఆస్తి పత్రాలు, ఇంట్లో డబ్బు, విలువైన వస్తువులు దొంగిలిస్తారు.

సైబర్ నేరగాళ్లు వృద్ధులను లక్ష్యంగా చేసుకుని మోసం చేస్తున్నారు. ముఖ్యంగా డిజిటల్ అరెస్ట్ కేసుల్లో ఎక్కువ మంది బాధితులు వృద్ధులే ఉంటున్నారు.

పోలీసులు తరచుగా వెళ్లి వారిని కలవడం వల్ల వారు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించేందుకు వీలుంటుంది.

ఒంటరిగా ఉన్నామనే అభద్రతా భావం తగ్గిపోతుంది.

నిత్యం కలవడం వల్ల వేధింపులు వంటివి వెలుగులోకి వస్తాయి.

# తెలంగాణలో ఏఐ సృజనాత్మక కేంద్రం

-మొదటిపేజీ తరువాయి

హబ్ ద్వారా వీటన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకురాలని యోచిస్తున్నారు. ఇందులో ఏఐ యూనివర్సిటీ కూడా నెలకొల్పనున్నారు. దీని ద్వారా మూడేళ్లలో 50 వేల మందికి పైగా తెలంగాణ యువతకు స్కిల్? ట్రైనింగ్? ఇవ్వాలని, 10 వేల మందికి పైగా ఉద్యోగావకాశాలు కల్పించాలన్నది లక్ష్యం. అంతర్జాతీయ సంస్థలతో భాగస్వామ్యాలు, పేటెంట్లు కల్పించడం ద్వారా రాష్ట్రానికి ప్రపంచస్థాయిలో గుర్తింపు లభిస్తుందని ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో జరిగిన సమావేశంలో అధికారులు తెలిపారు. ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు చొరవతో హబ్ ఏర్పాటుపై పీపీటీ రూపొందించి, సీఎంకు చూపించారు. దీంతో హబ్ స్థాపనకు త్వరితగతిన ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆ మేరకు ఐటీ, పరిశ్రమల శాఖ దృష్టి సారించింది. ఫ్యూచర్ సిటీలో 200 ఎకరాల విస్తీర్ణంలో ఏఐ సిటీ ప్రారంభించేందుకు సర్కార్? నిర్ణయించిన విషయం తెలిసిందే. అందుకు సమయం పట్టనుండటంతో తాత్కాలికంగా ఒక బహుళ అంతస్తుల భవనంలో 'ఏఐ ఇన్నోవేషన్ హబ్' ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

**ప్రముఖ కంపెనీలతో ఒప్పందాలు**

రాష్ట్రంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా 'తెలంగాణ ఏఐ మిషన్' 270కి పైగా ఏఐ స్టార్టప్‌లకు మద్దతు ఇస్తోంది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ(డీఎస్‌టీ), టీ-హబ్ కలిసి సంయుక్తంగా 80 స్టార్టప్‌లకు సహాయం చేస్తున్నాయి. కొత్తగా 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ల స్థాపనకు పరిశ్రమలు చేసిన ప్రతిపాదనలు ప్రభుత్వం వద్ద ఉన్నాయి. ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన ఏఐ సదస్సు సందర్భంగా కిండ్రిల్, యోట్టా, మైక్రోసాఫ్ట్, అమెజాన్, గూగుల్, ఐఐఐటీ, బిట్స్, వాధ్వానీ ఫౌండేషన్, జికా వంటి సంస్థలు కూడా ప్రభుత్వంతో ఏఐకి సంబంధించి ఎంఓయూలు ఒప్పందం చేసుకున్నాయి. ఇవన్నీ వేర్వేరు గ్రూపులుగా పనిచేస్తుండడం వల్ల ఆశించిన ఫలితాలు వేగంగా రావడం లేదని, గ్లోబల్ ఏఐ హబ్‌గా ఆశించిన స్థానానికి చేరుకోవడంలో ఆలస్యమవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అందుకే ఒకే సంస్థ కింద అన్ని ఏఐ కార్యక్రమాలను చేర్చేందుకు 'తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్' ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇది పరిశ్రమలతో సమన్వయం చేసుకుంటూ స్వతంత్ర ప్రతిపత్తి సంస్థగా కొనసాగుతుంది. గ్లోబల్ కంపెనీలు, పరిశోధన సంస్థలు, ఇతర ఏఐ హబ్‌లతో భాగస్వామ్యాలను ఏర్పాటు చేస్తుంది.

ఈ హబ్‌లో ప్రపంచస్థాయి నాయకత్వ బృందాన్ని నియమించనున్నారు. గ్లోబల్ సీఈఓను నియమిస్తారు. సిలికాన్ వ్యాలీకి చెందిన ప్రసిద్ధ నాయకులు సహా అంతర్జాతీయ స్థాయి నిపుణులతో ఒక గవర్నెన్స్ బోర్డు ఉంటుంది. మూడు సంవత్సరాల్లో 80-90 మంది కోర్ స్టాఫ్ నియామకం కోసం ప్రభుత్వం బడ్జెట్ కేటాయిస్తుంది. సిలికాన్ వ్యాలీలా ప్రపంచస్థాయి నైపుణ్యాన్ని తీసుకొచ్చి స్టార్టప్‌ల విజయంలో భాగస్వామ్యం అయ్యేలా యత్నిస్తారు. 'తెలంగాణ ఏఐ హబ్' గ్లోబల్ బ్రాండ్‌గా మారడం వల్ల పెద్ద కంపెనీలు, పెట్టుబడులను ఆకర్షించడానికి మార్గం సులభమవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

**ఎగ్జిక్యూటివ్ బ్రీఫింగ్ సెంటర్ నమూనా**

2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్రపంచ స్థాయి క్యాంపస్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో హబ్ ప్రధాన కేంద్రంతో పాటు ఎగ్జిక్యూటివ్ బ్రీఫింగ్ సెంటర్, ఏఐ స్టార్టప్ స్పేస్.వీసీ కారిడర్ రీసెర్చ్ ల్యాబ్‌లు.. ట్రైనింగ్ సెంటర్లు తదితరాలుంటాయి. ఇక్కడ స్టార్టప్‌లకు స్థలం, పరిశోధకులకు ల్యాబ్‌లు, శిక్షణ కేంద్రాలు ఉంటాయి. స్టాక్ హోల్డర్ల కోసం డిజిటల్ ప్లాట్‌ఫామ్ రూపొందించనున్నారు.

మొదటి మూడేళ్లలో నాయకత్వం, మార్కెటింగ్, కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెడతారు. ఆ తర్వాత మూడేళ్లలో ప్రభుత్వ నిధులపై ఆధారపడకుండా స్వయం సమృద్ధిగా ఎదగాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు.

**250కి పైగా ఏఐ స్టార్టప్‌ల ప్రారంభం**

50కి పైగా గ్లోబల్ పేటెంట్లు సాధించేలా ప్రోత్సహం

100 మిలియన్ డాలర్లకిపైగా ప్రైవేటు ఫండింగ్‌ను ఆకర్షించడం

15కి పైగా బహుళజాతి సంస్థల పరిశోధన, అభివృద్ధి కేంద్రాలను స్థాపించేలా ప్రోత్సహించడం

25కి పైగా అంతర్జాతీయ వర్సిటీలు, పరిశోధన ల్యాబ్‌లతో భాగస్వామ్యాలు

## రేవంత్ సర్కార్ విఫలం అయింది

హైదరాబాద్: మాజీ మంత్రి హరీష్ రావు మరోసారి కాంగ్రెస్ సర్కార్‌పై ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక నిర్వహణలో వైఫల్యం చెందారని.. ఆయన ఆరోపించారు. రాష్ట్రం ప్రమాదకర ద్రవ్యోల్బణ స్థాయిలోకి ప్రవేశించిందని తెలిపారు. ఆయన ఇవాళ(గురువారం) మీడియాతో మాట్లాడారు. తెలంగాణ వరుసగా రెండో నెల కూడా ద్రవ్యోల్బణంలోకి జారుకుందని హరీష్ రావు చెప్పుకొచ్చారు. ఆర్థిక వ్యవస్థ రివర్స్ గేర్‌లో ఉందనడానికి ఇది ప్రమాదకరమైన సంకేతమని తెలిపారు. డిమాండ్ కుప్పకూలిపోతున్నా.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పక్క నుండి చూస్తోందని విమర్శించారు. ఆరోగ్యకరమైన వృద్ధిని నిర్ధారించడానికి భారత రిజర్వ్ బ్యాంక్ కూడా ద్రవ్యోల్బణాన్ని 2-6శాతం మధ్య ఉంచాలని లక్ష్యంగా పెట్టుకుందని సూచించారు. కానీ తెలంగాణ ఇప్పుడు 0 శాతం కంటే తక్కువగా ఉందని వివరించారు. గ్రామీణ, పట్టణ ద్రవ్యోల్బణం జూన్‌లో -0.93% ఉంటే.. జూలైలో -0.44% కు పడిపోయిందని పేర్కొన్నారు. ఇది విజయం కాదు.. ఇది ఆర్థిక రెడ్ అలర్ట్ ఆయన స్పష్టం చేశారు.


## భారీ వర్షాలు.. ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

-మొదటిపేజీ తరువాయి

సెలవులో ఉన్న అధికారులు, సిబ్బందిని వెనక్కి పిలిపించాలని కోరారు. వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. వచ్చే 3 రోజుల్లో భారీ వర్షాల దృష్ట్యా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. వివిధ జిల్లాల్లోని పరిస్థితి గురించి కలెక్టర్లను మంత్రి పొంగులేటి అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాల్లో చేపట్టాల్సిన రక్షణ చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. జీహెచ్‌ఎంసీలో మున్సిపల్, ట్రాఫిక్ విభాగాలు, మెట్రో వాటర్ బోర్డు సమన్వయంతో పని చేయాలన్నారు.

# కనిపించకుండా దోచేస్తున్న ఆర్టీసీ

నల్గొండ : పండుగొస్తే ప్రయాణికులకు అవస్థలు కల్పించడం.. స్పెషల్ బస్సుల పేరిట భారీగా క్యాష్ చేసుకోవడం టీజీఎస్‌ఆర్టీసీకి పరిపాటిగా మారింది. మహాలక్ష్మి పథకం తెచ్చినప్పటి నుంచి ప్రయాణికులపై భారీగా భారం మోపుతున్నదిరాఖీ పర్వదినాన ఆడబిడ్డలకు సరిపోను ఉచిత బస్సు సర్వీసులను కల్పించని అదే ఆర్టీసీ ప్రత్యేక బస్సుల్లో వెళ్లేలా పాచిక పన్నింది. ఆ ప్రత్యేక బస్సుల్లో ఉన్న చార్జీల కంటే సుమారు 30 శాతం వరకు అదనపు భారం మోపింది. దీంతో రాఖీ పండగకని ఇంటికి వెళ్లాలనుకుంటే అదును చూసి ఆర్టీసీ సంస్థ నిలువుదోపిడీ చేస్తున్నదని లక్షలాది మంది ఆడబిడ్డలు ఆవేదన వ్యక్తంచేశారు. బస్టాండ్లలో ఉన్న రద్దీకి భయపడి పిల్లా పాపలతో వెళ్లిన ఎందరో ఆడబిడ్డలు ఖచ్చనా కూడా ప్రత్యేక బస్సుల్లో వెళ్లారు. బస్సెక్కాక అదనపు చార్జీలతో కండక్టర్లు కొట్టే టిక్కెట్లు చూసి అవాక్కవడం వారి వంతయింది. సాధారణ రోజుల్లో టికెట్ రూ.100 ఉంటే.. స్పెషల్ బస్సుల పేరుతో రూ.150 వరకు వసూలు చేశారు. రూ.200 టికెట్ ధర ఉంటే రూ.300 తీసుకున్నారు. నల్లగొండ నుంచి మిర్యాలగూడకు సాధారణ చార్జీ రూ.60 ఉండగా రాఖీ పండుగ సందర్భంగా రూ.120కి పెంచారు.డీలక్స్ లో రూ. 100 ఉన్న చార్జీని రూ. 240 స్పెషల్ పేరుతో వసూలు చేశారు. ఎల్బీ నగర్ నుంచి సూర్యాపేటకు రూ.200 ఉన్న చార్జీ రూ.310కి పెంచారు.కొన్నిచోట్ల రెట్టింపు టికెట్లతో క్యాష్ చేసుకున్నారు. పెరిగిన ధరలను చూపుతూ ప్రయాణికులను ఆర్టీసీ నిలువుదోపిడీ చేస్తున్నదని సోషల్ మీడియా వేదికగా



వందలాది ఈ రాఖీకి ఆర్టీసీ కోట్లల్లోనే ఆర్జిస్తుందని, మహాలక్ష్మి ఉచిత ప్రయాణం పథకం నష్టాలను పూడ్చుకునేందుకే ఈ మార్గాన్ని ఎంచుకున్నదని విశ్లేషకులు విమర్శిస్తున్నారు.రాఖీ పండుగ సందర్భంగా నల్లగొండ రీజియన్లలోని 7 బస్ డిపోలు మహిళా ప్రయాణికులతో కిటకిటలాడాయి. శుక్రవారం నుండి సోమవారం వరకు అన్ని బస్టాండ్లలో విపరీతమైన రద్దీ కనిపించింది. డిపోలకు ఏ బస్సు వచ్చినా చార్జీలతో సంబంధం లేకుండా సీట్ల కోసం ప్రయాణికులు ఎగబడ్డారు.గంటల తరబడి బస్సుల కోసం వేచిచూసిన వారు.. వచ్చిన ఒక్క బస్సును అందుకోవాలని పిల్లలను వెంటేసుకొని సీట్ల కోసం పరుగెత్తారు. ఇక ఉచిత బస్సులు కంటికి కనిపించడకపోవడంతో స్పెషల్ బస్సుల్లోనే ప్రయాణాలు సాగించారు. ఆయా డిపోల నుంచి రెగ్యులర్గా తిరిగే బస్సులను ఆపి.. వాటిల్లో కొన్నింటికి స్పెషల్ బోర్డులు తగిలించి తిప్పారని ప్రయాణికులు మండిపడ్డారు.నలగొండ ఆర్టిసి రీజియన్ పరిధిలోని ఏడు బస్సు డిపోల రాఖీ పండగ సందర్భంగా మహిళలకు ఇబ్బందులు కలగకుండా 150 స్పెషల్ బస్సులను ఏర్పాటు చేశాం. ఇందులో భాగంగా 8,9,10,11 తేదీల్లో స్పెషల్ బస్సుల్లో ప్రస్తుతం ఉన్న టికెట్ పై అదనంగా30 శాతం వసూలు చేశాం. స్పెషల్ బస్సుల్లో 4 రోజుల్లో 14 లక్షల మంది ప్రయాణికులు సద్వినియోగం చేసుకున్నారు. ఇందులో తొమ్మిది లక్షల మంది మహిళలు, 5 లక్షల మంది పురుషులు ఉన్నారు. ఈ స్పెషల్ బస్సుల ద్వారా రూ.9 కోట్ల ఆదాయం వచ్చింది.

## పుతిన్ నాతో సమావేశానికి అంగీకరించడానికి కారణం అదే!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒక కీలకమైన వ్యాఖ్య చేశారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో తన భేటీకి భారత్‌పై విధించిన కఠినమైన సుంకాలే పరోక్షంగా కారణమయ్యాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించే లక్ష్యంతో రష్యాతో జరగనున్న చర్చల వెనుక ఉన్న వ్యూహాన్ని ఆయన పరోక్షంగా వెల్లడించారు. ఫాక్స్ న్యూస్ రేడియోకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ప్రతి చర్యకూ ఒక ప్రభావం ఉంటుంది. రష్యా నుంచి చమురు కొనకుండా భారత్‌ను నిలువరించడంలో మా ద్వితీయ శ్రేణి సుంకాలు విజయవంతమయ్యాయి" అని ఆయన పేర్కొన్నారు. రష్యాకు రెండో అతిపెద్ద వినియోగదారుగా ఉన్న భారత్ దూరం కావడం వల్లే పుతిన్ చర్చలకు అంగీకరించి ఉండవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. "మీ రెండో అతిపెద్ద కస్టమర్‌ను కోల్పోయి, బహుశా మొదటి కస్టమర్‌ను కూడా కోల్పోయే పరిస్థితి వస్తే, అది కచ్చితంగా ప్రభావం చూపుతుంది" అని ట్రంప్ వివరించారు. రష్యా నుంచి నిరంతరాయంగా చమురు కొనుగోలు చేస్తున్న కారణంగా ఈ నెల ప్రారంభంలో భారత వస్తువులపై అమెరికా సుంకాలను భారీగా పెంచిన విషయం తెలిసిందే. పలు ఉత్పత్తులపై టారిఫ్‌లను 50 శాతానికి పెంచారు. ఇది అమెరికా తన వాణిజ్య భాగస్వాములపై విధించిన అత్యధిక సుంకాల్లో ఒకటి. అయితే, అమెరికా చర్యలను భారత ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. ఈ సుంకాలను "అన్యాయమైనవి, అహేతుకమైనవి"గా అభివర్ణించింది. తమ జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటామని స్పష్టం చేసింది. ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని ఆపేందుకు రష్యాకు ఏమైనా ఆర్థిక ప్రోత్సాహకాలు ఇస్తారా అని అడిగిన ప్రశ్నకు, "నా వ్యూహాలను బహిరంగంగా వెల్లడించాలనుకోవడం లేదు" అని ట్రంప్ సమాధానమిచ్చారు. తన ప్రధాన లక్ష్యం తక్షణమే ఒక శాంతి ఒప్పందాన్ని కుదర్చడమేనని ఆయన పునరుద్ఘాటించారు. పుతిన్‌తో చర్చలు ఫలవంతమైతే, వెంటనే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీని కూడా తాము సమావేశమయ్యే ప్రదేశానికి ఆహ్వానిస్తానని ఆయన తెలిపారు. ట్రంప్, పుతిన్ మధ్య కీలక భేటీ శుక్రవారం అలాస్కాలో జరగనుంది. ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించే ప్రయత్నాల్లో భాగంగా ఇది ఒక "పరిశీలన సమావేశం"గా ఉంటుందని ట్రంప్ ఇప్పటికే ప్రకటించారు. అయితే, ఈ శిఖరాగ్ర సమావేశం ఎలా ముగుస్తుందోనన్న అనిశ్చితితో ఐరోపా దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఉక్రెయిన్‌కు ప్రతికూలమైన ఒప్పందంపై బలవంతంగా ఒత్తిడి తీసుకువచ్చే అవకాశాలు ఉన్నాయని వారు భయపడుతున్నారు.

## భారీ వర్షాలు..

-మొదటిపేజీ తరువాయి

కుల్సుంపురా ప్రాంతంలోని మూసీ నది రోడ్డును వరదనీరు ముంచెత్తింది. వెంటనే అధికారులు రోడ్డును మూసివేసి వాహనాలను దారి మళ్లించారు. అయితే గేట్లు ఓపెన్ చేయడంతో నీటితోపాటు పురుగులు, పాములు సైతం రోడ్లపైకి కొట్టుకువస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హిమాయత్ సాగర్ నుంచి మూసీ నదిలోకి వరద నీరు వదలడంతో పురాణ ఫుల్ స్మశాన వాటికలోకి నీరు వచ్చి చేరింది. దీంతో అంత్యక్రియలకు విఘాతం చోటుచేసుకుంది. అయితే, తాజాగా మూసీ పరివాహక ప్రాంతాల్లో రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు అధికారులు. హిమాయత్ సాగర్ గేట్లు ఎత్తడంతో ఉగ్రరూపం దాల్చింది మూసి. దీంతో జియాగూడ, పురానా ఫూల్ రోడ్డు మార్గం పూర్తిగా నీట మునిగింది. చాదర్ ఘాట్, శంకర్ నగర్ బస్తీలలో మూసీ వరదనీరు ఇళ్లలోకి చేరింది. దీంతో అధికారులు అక్కడి ప్రజలను ఇళ్లను ఖాళీ చేయిస్తున్నారు. వారందరినీ పునరావాస కేంద్రాలకు తరలించే ప్రయత్నం చేస్తున్నారు. కాగా, బేగంబజార్ మార్కెట్‌లోని సంతోషిమాత దేవాలయం సమీపంలో ఉన్న 100 సంవత్సరాల పురాతన భవనం గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఇవాళ ఒక్కసారిగా కూలిపోయింది. ఈ పురాతన భవనంలో గత 20 సంవత్సరాలుగా ఎవరూ నివాసం ఉండడం లేదు. ప్రస్తుతం ఖాళీగానే ఉంది. అయితే ప్రమాదం జరిగినప్పుడు పరిసర ప్రాంతాల్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ విషయం తెలుసుకున్న జీహెచ్‌ఎంసీ అధికారులు భవన శిథిలాలను తొలగిస్తున్నారు. అదేవిధంగా గోషామాల్ నియోజవర్గంలో పురాతన భవనాల్లో వ్యాపారాలు చేస్తున్న వారిని వెంటనే దుకాణాలను ఖాళీ చేసి వెళ్లాల్సిందిగా అధికారులు విజ్ఞప్తి చేశారు.

## మీరేమైనా యుద్ధానికి వెళ్తున్నారా? వాహనాలకు ఆ రంగులేంటి?

-మొదటిపేజీ తరువాయి

చేస్తున్నారని పేర్కొంది. చెరువులు, ప్రభుత్వ భూముల రక్షణ పేరుతో ప్రజలను అవస్థలకు గురిచేయడం, హడావుడి చేయడం ఎందుకని ప్రశ్నించింది. సరిహద్దుల్లో యుద్ధానికి వెళ్తున్నట్లు వాహనాలకు ఆ రంగులేంటని అడిగింది. ఇలానే చట్టవిరుద్ధంగా, కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తూ వ్యవహరిస్తే కోర్టుకు రప్పించి.. కఠిన శిక్షలు విధించడానికి వెనుకాడబోమని తేల్చిచెప్పింది.


తన భూమిలో హైడ్రా చట్టవిరుద్ధంగా జోక్యం చేసుకుంటోందంటూ జూబ్లీహిల్స్‌కు చెందిన ఎస్.వెంకటేశ్వర్‌రావు ఏప్రిల్ 23న హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇదే అంశంపై మరో ఇద్దరు పిటిషన్లు వేశారు. మొత్తంగా 6 ఎకరాల భూమి తమ్మిడికుంట చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ పరిధిలో ఉందంటూ హైడ్రా ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తోందన్నారు.

**ఎఫ్‌టీఎల్ నిర్ధారించారా?**

హైకోర్టు ఏప్రిల్ 23న ఇచ్చిన స్టేటస్‌కో ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ హైడ్రా తమ భూమిలో జోక్యం చేసుకునేందుకు యత్నిస్తోందని జూన్ 11న వెంకటేశ్వర్‌రావుతోపాటు మరో ఇద్దరు ధిక్కరణ పిటిషన్లు వేశారు. వీటిపై బుధ వారం జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి ధర్మా సనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫున న్యాయవాది తరుణ్ జి.రెడ్డి వాదనలు వినిపిస్తూ.. కోర్టు స్టేటస్‌కో ఆదేశాలు ఇచ్చినా హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ లెక్కచేయలేదని, తమ్మిడికుంట ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌ను నిర్ధారించకుండానే దూకుడుగా వ్యవహరిస్తున్నారని చెప్పారు.

వాదన లు విన్న న్యాయమూర్తి.. హైడ్రా కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాల్సిన అధికారులు.. హడావుడి నిర్ణయాలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తు న్నారన్నారు. తాము నిలుపుదల ఆదేశాలు ఇవ్వని చెరువులున్న ప్రాంతాల్లో మునకపై ఏ చర్యలు తీసుకున్నారని, ఎఫ్‌టీఎల్‌పై ఇప్పటివరకు విధాన పరమైన నిర్ణయం తీసుకున్నారా అని నిలదీశారు. అనంతరం విచారణను సోమవారానికి వాయిదా వేశారు.

## మూసీ నదిపై బ్రిడ్జిల నిర్మాణంలో కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంపై కేటీఆర్ ఫైర్



హైదరాబాద్ : మూసీ నదిపై బ్రిడ్జిల నిర్మాణంలో కాంగ్రెస్ నిర్లక్ష్యాన్ని, అలసత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా ఎండగట్టారు. మూసీ నదిపై వంతెనల నిర్మాణం హైదరాబాద్ వాసుల చిరకాల కల. ఆ కలను నిజం చేయడానికి, బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 545 కోట్లు మంజూరు చేసి, యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించింది అని కేటీఆర్ గుర్తు చేశారు. మూసీ నదిపై వంతెనల నిర్మాణం ద్వారా హైదరాబాద్ వాసుల రాకపోకలను సులభతరం చేయడానికి, బీఆర్ఎస్ ప్రభుత్వం జనవరి 2022లో రూ. 545 కోట్లతో 15 వంతెనల నిర్మాణానికి మంజూరు చేసింది. ఈ వంతెనల పొడవు సుమారు 150-200 మీటర్లు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఆ పనులన్నీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉన్నాయి. మూసీ నదిపై ఒక్క వంతెన కూడా ఇంకా పూర్తి కాలేదు. నిర్లక్ష్యం, అసమర్థత, చేతగానితనం.. ఇవన్నీ కాంగ్రెస్ పాలనకు నిదర్శనంగా మారాయి. ఇది పనికిమాలిన ప్రభుత్వం, పనికిమాలిన పాలన అని కేటీఆర్ విమర్శించారు.